Regd No. N. 45 / H. 3813

ఒక అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౩ వృషసం॥ర చైత్ర శు॥ 3 (౨౨-౬-౧౯౪౧ ం ఫ.) సోమవారము సంచిక ౭౦

బ్రిటను యుద్ధాశయము ప్రకటన

యుగోస్లావియాలో సేనల రుగుబాటు

యుగోస్లావియా కథ అడ్డం తిరిగింది

యుగోస్లావియాలో తిరుగుబాటు

పీటరుగారు రాజగుట, క్రొత్తప్రభుత్వ మేర్పడుట

జర్మనీతో ఒడంబడికపై సంతకాలు చేసినవారల అరెస్టులు

మరల జర్మనీకి ఏదో విఘ్నము తటస్థించవలసి వచ్చినది. యుగోస్లావియా ప్రధానమంత్రి, జర్మనీ ఇటలీ జపానులతో ఒడంబడికపై మార్చి ౨౫ తేదీన సంతకము చేసిరి. ౨౭వ తేదీ ఉదయమే యుగోస్లావియాలో అసలు రాజగు పీటరుగారు ఆధిపత్యము వహించి, క్రొత్త ప్రభుత్వమును స్థాపించి, జర్మనీతో ఒడంబడికపై సంతకాలు చేసిన మంత్రులను అరెస్టు చేయించినారు.

జర్మనీతో గావించుకొన్న ఒడంబడికలో నాలుగు ముఖ్యమైన షరతులున్నవి: జర్మనీ, ఇటలీ, జపానులు [illegible] గావించుకొన్న ఒడంబడికలో యుగోస్లావియా గూడ చేరుచున్నదనునది ఒక షరతు. జర్మనీ ఇటలీ జపానుల ప్రతినిధులతో [illegible] కమిషను వారు యుగోస్లావియాకు సంబంధించిన విషయాలను చర్చించేటప్పుడు యుగోస్లావియా ప్రతినిధులు గూడ ఆ సమిష్టి సమావేశానికి హాజరు కావచ్చునని రెండవ షరతు. ఈ ఒడంబడిక ప్రకారము జర్మనీ, ఇటలీ, జపానులు యుగోస్లావియా భాషలలో [illegible] విభాగములో నున్నప్పటికి విలువను గూడవవలెను. యుగోస్లావియా స్వాతంత్ర్యమును జర్మనీ ఇటలీ, జపానులు ఎల్లప్పుడును గౌరవించుచుందురు, తమ సేనలను యుగోస్లావియా ద్వారా పోనీయవలెనని జర్మనీ, ఇటలీ జపానులలో ఏ రాజ్యం గాని కోరదనియు జర్మనీ, ఇటలీ, జపానులు యుగోస్లావియాకు [illegible] అధమములో [illegible] ఇవి గాక కొన్ని రహస్య షరతులు గూడ కలవని కొందరు పత్రికల వారు [illegible] ఏమన గా యుగోస్లావియా గుండ జర్మనీవారి యుద్ధసామగ్రిని పంపవచ్చుననియు, జర్మనీ ఇటలీ జపానుదేశాలకు వ్యతిరేకమైన ప్రచారము ను యుగోస్లావియాలోని పత్రికలు [illegible]

[illegible]

ఈసారి జనాభా

ఈసారి నిజాం రాష్ట్రము లో జనగణన ఫలితములిప్పుడు తెలియుచున్నవి. మొత్తము జనసంఖ్య ౧౪౩౦౨౨౦౨౬ ఇప్పుడు ౧౬౩౩౨౩౦౪ కు హెచ్చినది. మొత్తము [illegible] జనసంఖ్య హెచ్చినది. హైదరాబాదు, సికింద్రాబాదు, బొల్లారము, జంట [illegible] ఇప్పుడు [illegible] కి హెచ్చినది. హైదరాబాదు [illegible] హెచ్చినది. మొత్తముమీద హైదరాబాదు నగరం భారతదేశంలోని నగరాలన్నిటిలో వరుసగా [illegible] స్థానం పదగి యున్నది.

జనసంఖ్య వృద్ధిరేగను హైదరాబాదు నగరం [illegible] గానుండెను. దాని తర్వాత, అత్రాఫ్ బల్దా, నిజామాబాదు, వరంగల్లు, బీదరు, బీడు, ఔరంగాబాదు, నల్లగొండ, మహబూబు నగరం, నాందేడు, రాయచూరు, కరీంనగరం, బాగాత్, అదిలాబాదు, గుల్బర్గా, ఉస్మానాబాదు, పర్భణి జిల్లాలున్నవి. మెదకునుండి బాగాతు [illegible] జిల్లాలో జనసంఖ్య వృద్ధి తగ్గినది.

అన్నిటికంటె ఎక్కువ జనసమ్మర్గల జిల్లా కరీంనగరం. దాని తర్వాతవరుసగా గుల్బర్గా, వరంగల్లు, నల్లగొండ, మహబూబునగరం, ఔరంగాబాదు, రాయచూరు, బీదర్, పర్భణి, అదిలాబాదు, మెదకు, నాందేడు, ఉస్మానాబాదు, హైదరాబాదునగరం, బీడు, నిజామాబాదు, అత్రాఫ్ బల్దా, బాగాత్ జిల్లాలువచ్చును.

వ్రాయను చదువను నేర్చిన వారిసంఖ్య ఈ రాష్ట్రములో పోయిన గణనయందులో రెండింతలైనది. హైదరాబాదు నగరంలో అట్టివారి సంఖ్య చాలా ఎక్కువ. దానితర్వాత వరంగల్లు, ఔరంగాబాదు, కరీంనగరం, మహబూబునగరం, రాయచూరు పర్భణి బీదరు, మెదకు, ఉస్మానాబాదు, నాందేడు, నిజామాబాదు, బీడు, అత్రాఫ్ బల్దా, అదిలాబాదు, బాగాత్ జిల్లాలు వచ్చును.

నైజాం రైల్వే టైంటేబిలు మార్పు

[illegible]

బాడ్ గేజి

[illegible]

మీటరు గేజి

[illegible]

రైలుకారులు

[illegible]

నవాబ్ బహదూర్ యార్జంగుగారు

[illegible]

జర్మనులు బ్రిటనులో ప్రవేశించకుండ బ్రిటను సముద్రతీరమందు అమర్చబడిన పెద్ద తోపులుపయోగించు యంత్రము. వీటిని "హావిట్జర్సు" అందురు.

ఉర్దూలో బాలికలవిద్య

విద్యాశాఖాధికారిగారికి లేఖ

హైదరాబాదు మార్చి ౨౫

ప్రజాపక్ష విద్యామహాసభయొక్క స్థాయిసంఘమువారు [illegible] నిజాం ప్రభుత్వ విద్యాశాఖాధ్యక్షునికి లోయర్ సెకండరీ తరగతులలో చదువుచుండే బాలికలకు ఉర్దూలో విద్య నేర్పించు పద్ధతిగూర్చి ప్రభుత్వం ఇచ్చిన సమాధాన సందర్భంలో ఒక లేఖ వ్రాసినారు. సెకండరీ కమిటీ వారు బాలికలవిద్య విషయంలో తగిన శ్రద్ధ వహించి వారనుమాటను స్థాయిసంఘమువారు ఒప్పుకోవు టలేదు. సెకండరీ కమిటీ ప్రత్యేకంగా ఈ సమస్యను పెట్టలేదనియు, కాబట్టి స్త్రీ విద్యకై ఒక సంఘమును శాసనంలో ఏర్పరచవలెనని మా ప్రభు సెకండరీ కమిటీవారు సిఫారసు చేసినారనియు స్థాయిసంఘమువారు చెప్పినారు. అశాసనం ప్రకారం ఏర్పడే సంఘములో ఇపుడు సభ్యులైనవారెవరు గాని మరాఠీ, తెలుగు కన్నడము మాతృభాష గాగలవారు కారు. సెకండరీ విద్యాసంఘములో గూడ ఈ భాషలు మాతృభాష గాగలవారల ప్రతినిధులెవరును లేరు.

పాఠ్యగ్రంథాలు కూడ ఉర్దూమాతృభాష గాగలవారల అవసరాలకు తగినట్లు నిర్ణయించబడినవే గాని తెలుగు, మరాఠీ, కన్నడ భాషలదృష్టితో గాదు.

కాబట్టి ప్రజాపక్ష విద్యామహాసభ స్థాయిసంఘమువారి ప్రార్థనయేమనగా, ఈ విషయంలో [illegible]

[illegible]

జాతీయవారము

[illegible]

పరోపకారిణి బాలికా పాఠశాల

సావిత్రి విజయనాటక ప్రదర్శనము

శ్రీశ్రీ గద్వాల మహారాణీసాహెబాగారి పోషకత్వము

శ్రీమతి సీతమ్మగారిచే స్థాపించబడినట్టి పరోపకారిణి బాలికా పాఠశాల సహాయార్థము సదరు పాఠశాల బాలికలచే సికింద్రాబాదులో నాగన్న దేవిడిలో చిత్రాటాకీసులో ఈ ఏప్రిలు నెల ౫వ తేది శనివారము సాయంకాలము ౬.౩౦ నుండి సావిత్రివిజయము నాటకము తెలుగుభాషలో ప్రదర్శించబడును. తగిన సీనరీలు, వివిధములైన డాన్సులు, ఇంకనూ చిత్తాకర్షణములైన ఏర్పాట్లు చేయబడును. శ్రీశ్రీ గద్వాల మహారాణిగారు సభనలంకరింతురు. స్త్రీలకు ప్రత్యేకస్థలము టిక్కెట్లు దొరకు రిజర్వుడు తరగతి రూ. ౩లు, మొదటితరగతి రూ. ౨లు, రెండవతరగతి రూ. ౧

అందరు ప్రోత్సహించుటకై ప్రార్థితులు—

ఇట్లు,

సి. రంగాచార్యులు,

యం. ఏ., ఎల్. ఎల్. బి.,

రావుసాహెబ్ ఏ. కె. వీరాస్వామి,

యం. బి, బి.

వ్యవస్థాపకులు.

హైదరాబాదు పురపాలక సంఘము

హైదరాబాదు పురపాలక సంఘమువారు [illegible]

[illegible]

హైకోర్టులో మురాఫా

[illegible]

అగ్గిపెట్టెల ధర కట్టుబాటు

ఇండియాప్రభుత్వపు ఆర్థికసభ్యుని వాగ్దానము

మార్చి ౨౨వ తేది కేంద్రశాసనసభయగు అసెంబ్లీలో ఆదాయవ్యయములనుగూర్చి జరిగిన చర్చల సందర్భంలో ఆర్థికమంత్రి ౪౦ అగ్గిపుల్లలుగలపెట్టె ఖరీదు రెండుదమ్మిడీలకు మించకుండా చేయుటకై పూనుకొనుటకు సిద్ధంగా వున్నారనిరి. ఎడ్లబండ్లచక్రాలకు ఉపయోగించే రబ్బరుటైరులవెలలు హెచ్చకుండా చూచెదననిరి.

కాంగ్రెసు నేషనలిస్టు పార్టీవారు, మరికొందరుసభ్యులు కలిసి మొట్టమొదట అగ్గిపెట్టెలమీద పన్ను హెచ్చించకూడదని ప్రతిఘటించిరి. అగ్గిపెట్టెలో ఠంకణములు ౪౦ పుల్లలుండేటట్లు ఏర్పాటుచేయిస్తారాఅని మౌల్వీ ... గారు అడుగగా, వర్తకులఅభిప్రాయాలు తెలుసుకొని ఈవిషయం ఆలోచించెదనని ఆర్థికసభ్యుడు చెప్పెను. అగ్గిపెట్టెలమీద సుంకము రెండురూపాయీలనుండి ౧రూపాయి మొక ౪ అణాలు తగ్గించుటకై డాక్టరు బెనర్జీ, లాల్చంద్నవల్రాయి, కొత్రీ గారలుప్రయత్నించగా, ఒక్కొక్క అగ్గిపెట్టె వెల రెండుదమ్మిడీలకుమించనట్లు చూస్తానని ఆర్థిక సభ్యుడు, హామీయిచ్చెను.

గృహపరిశ్రమ అగ్గిపెట్టెలకు ముజరా

౧౯౩౮నుండి ఈ దేశంలో గృహపరిశ్రమల లోతయారగుచున్న అగ్గిపుల్లల పరిశ్రమనయిచ్చు ముజరాను రెండింతలుచేయుటకై డాక్టరు బెనర్జీగారు సవరణ పెట్టిరి. ఈపరిశ్రమ చాలాచిన్నది కనుక దీనికెక్కువముజరాయిచ్చినను ప్రభుత్వానికినష్టంరాదనివారనిరి. ఇట్టి గృహపరిశ్రమ సంస్థరాదనియు, అట్టిపుల్లలువెలగవు. చెల్లవు అని యు, పనివారలకు కూలిసబ్బులైనా బాగుగా గిట్టవనియు జె.డి.బోయిల్ గారువాదించిరి. ముజరా హెచ్చించినను కార్మికులకంటె యజమానులకే లాభముకలుగును. కనుక హెచ్చింపనవసరములేదని ఆర్థికమంత్రిచెప్పెను. సవరణ ఓడిపోయినది.

కొన్ని పన్నుల తగ్గింపుకై ప్రయత్నాలు

ఆదాయపుపన్నును, అధికలాభాల పన్నును తగ్గించుటకు డాక్టరు బెనర్జీబాబూ వైద్యనాథ బజోరియాగారును ప్రయత్నించిరి. తపాలాఛార్జి లుతగ్గించుటకు లాల్చంద్ నవల్రాయిగారుప్రయత్నించిరి. అందరిప్రయత్నాలును నిష్ఫలమైనవి,

టైరులమీద సుంకం

"పరిపాలనాక్రమమునకు భంగమురాకుండా యెడ్లబండ్లటైరులమీద పన్నుహెచ్చించకుండుట సాధ్యమయితే, ఏర్పాటుచేయుటకు సిద్ధముగావున్నా"నని ఆర్థికమంత్రి ముందుగా ప్రకటించెను

"ఎడ్లబండ్లకు టైరులు వేయుట ఈదేశములో క్రొత్తఆచారము. ఇందువల్లరోడ్లుకు నాశము తక్కువ. జంతువులకును కష్టంతగ్గును కనుక సుంకం హెచ్చుకాకుండా చూచెదరు" అని వారనిరి.

సర్ సలోమీమోడి, సర్ రిజాఅలీ గారి ప్రశ్నలకు సమాధానంగా ఈపన్ను ఆదాయవృద్ధికై మాత్రమే విధించబడినదికనుకను, రక్షణ కావలసినంత అవసరం ఈపరిశ్రమకింకనురాలేదు కనుకను టైరు లదిగుమతిమీద సుంకం సమానంగా హెచ్చించ వీలులేదని ఆర్థికమంత్రిచెప్పెను సవరణ లేకుండా ఇదియు ఆమోదితమైనది.

అధికలాభాల పన్ను సవరణ

అధికలాభాలపన్ను చట్టంలో పన్నులలేటును విధించబడేకాలం మార్చేటందుకు సవరణరాగా ర్ రామస్వామిముదలియారుగారు "వెండి, బానం,తీ, చక్కెరలమీద పన్నులను మరొక సంవత్సరంవరకు ఇట్లేఉండనీయండి" అనిరి, అంతటితో సభ నిలువు చేయుబడినది.

నిజంలో "పాకిస్థాన్" వల్ల కడుపు మాడుటయే

అబ్దుల్ అన్సారిగారి వివరణ

పాకిస్థాన్ అనుటకంటె ఫకీస్థాన్ (అనగా కడుపులుమాడే దేశం) అనిఅనుట బాగుండునుఅని బీహారుమోమిన్ జమాత్ అధ్యక్షుడగు అబ్దుల్ ఖయూం అన్సారి గారు మార్చి ౨౨వతేదిన గిరిధి మోమిన్ మహాసభకధ్యక్షతవహించి చెప్పిరి, పాకిస్థాన్ విధానమునకై పాటుపడుచున్నవారిఉద్దేశ్యమంతయు మతంపేరు పెట్టుకొని వ్యక్తిలాభములనుపంచుకొని జనులనుమాడనిచ్చుటతప్ప మరేమియుకాదనిరి.

సరిహద్దురాష్ట్రంలో ముస్సెరాలో జరిగిన గొప్పముసల్మానులసభలో పాకిస్థాన్పద్ధతిని ఆక్షేపించు తీర్మానముచేయబడినది.

గద్వాల మహారాణిగారికి విజ్ఞప్తి

ని. రా. ఆ. మ. కార్యసంఘమువారి తీర్మానము

హైదరాబాదు దక్కన్. మార్చి ౨౯

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ కార్యకారిణీసంఘసమావేశము మార్చి ౨౦వ తేదినాడు జరిగెను శ్రీయుత యం. రామచంద్రరావుగారు అధ్యక్షతవహించిరి రెండుగంటలసేపుసంవత్సరాదాయవ్యయముల అంచనాలనుగూర్చియు. వరంగల్లుజిల్లా ఆంధ్రమహాసభసమావేశము ఆగిపోవుటనగూర్చియు చర్చచేసినతర్వాత సమావేశమానాటికివిరమించబడి మరల ౨౧వ తేదినాడు జరిగెను.

తీర్మానాలు

కార్యకారిణీసంఘమువారు ౧౦వ నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభనల్లగొండజిల్లాలోజరుపుటకైపంపిన ఆహ్వానమును అంగీకరించినట్లు తెలియుచున్నది. ఈమహాసభకు అధ్యక్షతవహించుటకు శ్రీయుత రావి నారాయణరెడ్డి, వెంకటరంగారెడ్డి గార్ల పేర్లు సూచింపబడినవి. జిల్లాసంఘములు ఈ పేరులలో ఎన్నికచే అధ్యక్షునినిర్ధారణ చేయుటకు కోరబడినవి, మహాసభను ఎటువంటి ఆటంకంగాని లేకుండా జరుపుకొనుటకు ప్రభుత్వాధికారులనుండి అనుమతి లభించవలెనని ఒకతీర్మానము చేయబడినది,

ఐకమత్యమును కుదుర్చుటనుగూర్చిన సంభాషణలనుగురించియు, రాంగోపాల్ మిల్లులో జరిగిన సంఘటనను గురించియు అధ్యక్షులగు శ్రీరామచంద్రరావుగారు గావించిన ప్రకటనలనుగూర్చి సభవారాలోచించిరి, ఐక్యసంభాషణలను గూర్చినప్రకటనను కార్యసంఘమువారామోదించినట్లు "హైదరాబాదుబులెటిను"కు తెలియుచున్నది.

జాగీరురైతులకష్టములనుగూర్చికూడ చర్చచేయబడెను-గద్వాలమహారాణిగారిని పన్నులవిధించేవిషయంలో దయదలచవలసినదని ఒకతీర్మానము చేయబడెను. గద్వాలసంస్థానపు రైతులకు వారలపైపెట్టబడియున్న అభియోగములలోనుండి తప్పుకొనుటకు నిశ్చయించు తీర్మానమొకటి గావించబడెను.

ఆశ్చర్యము

౨౫-౫ ౫౦ ఫసలీ తారీఖున తల్లాడలో ఒక సంఘాభిలాషి, గోలకొండపత్రికకుపంపి ప్రకటింపజేసిన విషయము చదివినఅందరికినిఆశ్చర్యము కలుగును.

అత్యుత్కృష్టమునందు "హాస్యకేయులరుమిము" కాని నాటకములు వేసినదినిజమే అల్లరిజరిగినదిని జమే. కాని యీసంఘాభిలాషి అనుకున్న వారు కారు దుష్ప్రచారం చేసినది, నాటకమునకువచ్చి నప్రేక్షకులు కారణంయోగ్యులుయొక్కను, పోట సక్కు-బాయిలో పెద్దిశెట్టికి యిచ్చిన పీఠము వున్నదా?

ఇవియున్నియుతర్కించుట కాలాతీతమగును. ఈవాశిరెడ్డి వెంకటపతి నాగేశ్వరుడు ఈ నాటక సమాజంయొక్క వృద్ధి యమంచిదికాదని యెచ టనైనచెప్పినట్లులేదు. అత్యుత్కృష్టమునందుకూ డుముక్కులాట పేరగుండ్లు నవారుఆట మొదల యినతర్వాత, ప్రజలనుమోసపుచ్చుఆటలను ఆడకుం డవారిని బ్రతిమిలాడుటమేము చూచితిమి. వీరికద్ద కొందరులంచము కొట్టువారున్నారు. దీనికేమేము యేమిచేయవలయునని తల్సీలుదారుగారిని వీరి ద్దరు అడుగుటవింటిమి. ఎవరైనబలవంతంగా పైస వసూలుచేసినటులయితే వసూలుచేసినవారిపేరు యిచ్చిన వారిపేరునాకురిపోర్టుపంపించవలసినద నిచెప్పుటవింటిమి. వారిమీదచర్యతీసుకుంటాన నిచెప్పుటకూడావింటిమి. కొవిల్లాడ నాటక స మాజమునుగురించిచెప్పుటవినలేదు. పాత్రులుకా వలిస్తే కావలసినంత గనుక ఒకసంఘాభిలా షిని ఆంధ్రజనసంఘమునుండి తొలగించవలెనా? లేక పైవారిద్దరినా? వెంటనేసంఘమువారు నిర్ణ యించవలెను. ఈవిధంగాచెడ్డుప్రచారము కర్త్ల మీదచేయుట, సంఘంవారువారిమీద చర్య తీసుకొనక అలస్యంచేయుటసంస్థకి చాలానష్టం.

ఇట్లు
నిజమెరిగిన
పి. సత్యం నైరా

నీటికరువు

(ఓ. వి.) పెగడపల్లి, అర్దిబెహెస్తు ౧౫

ఈగ్రామము త|| సుల్తానాబాద్‌లో చేరినది. ఇచ్చటచెరువుకుంటలలో పర్యాప్తి సెలవరకు నీరుఇం కి ఎండిపోయినవి బావులలోకూడబావులవలన ఎం తయిననీరులేదు చేద బావులలోకూడ నీరులేకుండె ను. అప్పునీసుకూడకరువై గ్రామంచేరట ౨-౩ బావులలోకొద్దిగా నీరుకలదు వాటిలోనే గ్రామ ప్రజలందరునీరు తెమ్చుకుందురు అందరు ఒకేసారి పోవుటంవలన బహుశ్రమగా నీటికిపోయినవారు అరసుంటవరకైన తిరిగివచ్చుటమస్తరము ఇదిఇటు లుండ, తాగుటకు మంచినీరుగురించి, గ్రామనకు అరమైలుదూరముపైనవాగురేకలను, అచ్చట చెలు మెలుత్రవ్వితే నీరుకొద్దికొద్దిగా చెమ్మటవలె ఊరుచు అచ్చటపోయినీరుదోసుకొనిఇ టికివచ్చేసరికి ఒకఘంటయగునబట్టును, ప్రజలుచాలముంది ముం దు వెనుకలగురించి వాదవివాదములుజరుగుచుండును ఇంతటికైనా ఈకోజముట్టును బహు అయాసము గా గడచెను ఇకముందు చైత్ర-వైశాఖ మాసం లలో ఈనీరుఅయినప్పటికి దొరికేదిలులేను ఈ అవస్థపోగరుపు కూడ నీటిఇబ్బందిజరుగు చున్నది ఇట్టివిషయమైయ్యి ప్రభుత్వమువారికి ఇచ్చిన రు ౨-౩ పర్యాయములు మొరపెట్టుకొనియుం టిమి ఇకనైన తిరుశ్రద్ధవహించి ఈబీదరైతులకు నీటికరవు తొలగించగలరనినమ్మియున్నవారము.

జిట్టపులిబాధ

ఇచ్చటపులిబాధవలన జనులుబహుభీతిగానున్నవారు చ,౧౭ అర్దిబెహెస్తుశుక్రవారంసాయం త్రము మునియాపుకొల్ల శ్రీరాంపురములో ఒకకాపుండేను కొరద్లవాప్య అనువాడు దొ డ్డిందమంబంలోపదుండియుండగా అతనిని కొం తిదూరము పైనచంపివేసెను. చుట్టుముట్టుగ్రామా లంతట ఇదిరాత్రిసంచారము చేయును- దీనికి ఒ కచోటఅని నమ్మకములేదు,

ఓరుగల్లు మండల ఆంధ్రమహాసభ అగచాట్లు

అవమానకరమగు షరతులు

ఆంధ్రుల కష్టనిష్ఠురములను విచారించి, ప్రభుత్వమువారిదృష్టికి గొనివచ్చుటే ఆంధ్రమహాసభ వారిఆశయము. ముఖ్యముగా రైతులుపడుచున్న బాధలు బాగుకై నీటిసదుపాయములు, భూమిశిస్తువసూలలో కావలసినమార్పులు, అధికారుల తోతమకుగల్గుచున్న అవమానములు అడ్డంకులు, వెట్టిచాకిరి, లంచగొండితనము, మద్యనిషేధము, అస్పృశ్యతాదిసంఘ దురాచారనిర్మూలనము మొదలగువిషయములను ఆంధ్రులు (నాయకులు, సామాన్యులు) అందరును ఒకచోటచేరి సంప్రదించుకొనురంగస్థలమే ఆంధ్రమహాసభ.

మన నైజాంరాజ్యమందీ ఆంధ్రోద్యమము దాదాపు యిరువదిసంవత్సరములనుండి జయప్రదముగా సాగుచున్నది విద్యాసాంస్కృతిక మందగా అభివృద్ధిని గనుపరచలేకపోయినను, స్వల్పకాలముచే వృద్ధిపొందించు చాలునిదనే సంఘ దోషములనుగమనించి, యిప్పటిప్పుడే సనాతనులమనములనుగూడా సంస్కరింపజేయ జాలుచున్నదనుటలో సంశయములేదు-

ఇట్టికేసుణములో మొన్న మొన్న పూసపల్లిలో జరుపబడవలసిన మండలాంధ్రమహాసభకు ప్రభుత్వమువారు లేనిపోనియిబ్బందులెన్నియో కల్పించి చివరకనుమతినొసంగుచూ మహాసభకుఅవమానకరమగు కొన్నిషరతులను విధించినారట. అందుముఖ్యమైనవి "ప్రవేశపెట్టబడుతీర్మానములు, అధ్యక్షోపన్యాసము తగినంతవ్యవధితో జిల్లాకలెక్టరుగారికి తనిఖీకొరకై పంపవలెననునది వారి అనుజ్ఞాపత్రము తగినవ్యవధిలేకుండా నొసంగిరి సరికదా ఇక్కన్న మానవుల నాటియుండిరు, ఎంతోప్రభుభక్తిజూపుచూ వచ్చుచుండియూ, మహాముతేనసహించిన శ్రీవారి ఛాయాచత్రము క్రింద ఆంధ్రులు నేడు ఒకచోగూడిస్వేచ్ఛగా, తమకష్టనిష్ఠూరములను సంప్రదించుకొనుటకుకూడా యీ అవరోధము కల్పింపవలయునా?

జంగలాత్ (అడవి) వారువచ్చి సభానగరికల పనంతయూ జప్తుచేసినారనీ, ముఖద్వారమును పీకివేసినారనీ అబ్కారీవారు కాటీసూకును పంచునామాజేసినారని, మాలువారుపూసపల్లి గ్రామోద్యోగులను సస్పెండుజేసినారనీ ఇన్ని అవరోధములకు తలయొగ్గినను చివరకేమిదుగుపటివార్తాపత్రికలనువచ్చినదనీ 'గోలకొండ'లో గోలపెడుతున్నారు. మనీషులు మొత్తుకుంటున్నారు, జేసినశ్రమంతావృథాఅయిందని అహ్వానసంఘంవారు, ఎప్పుడూలేని కర్మమిదేమోయని వాపుకుంటూ, విచారపడుతూయున్నారు.

ఈపరిస్థితులన్నీ గమనించుచున్న ప్రభుత్వమువారు యిట్టిఅవరోధములను యికమీద కల్పింపకుందురుగాక!

ఆంధ్రమహాసభకు జయము కల్గుగాక!

ఇట్లు
ఒక ఆంధ్రుడు.

గోలకొండపత్రిక

వృషనామసం॥ర చైత్ర శు॥

సోమవారము

ప్రభుత్వోద్యోగుల ఆదర్శము

హైదరాబాదు సివిల్ సర్వీసు అసోసియేషను' ఏర్పాటుచేసిన సమావేశములో పోయిన మార్చి ౨౩ వ తేదిన మన ప్రధానమంత్రియగు రై. ఆ. సర్ అక్బర్ హైదరిగారును, నిర్మాణశాఖ మంత్రియగు రాజా ధర్మకరణ్ బహాదర్ గారును ఉపన్యసించినప్పుడు, హైదరాబాదు సివిల్‌సర్వీసుకు చేరినవారలు తమ ప్రభుత్వోద్యోగములయందు ఏ ఆదర్శముప్రకారము, ఏవిధముగ వర్తించుకొనదగునో హితోపదేశములను చేసిరి. ఆ ఉపదేశములలో ప్రజలతో ప్రభుత్వోద్యోగుల సంబంధము లెట్లుండవలెనని మంత్రి వరేణ్యులు చెప్పిరో ఆవిషయములను గురించి మాత్రమే చెప్పెదము. మంత్రివరేణ్యులు చెప్పిననీతులు పూర్వము ప్రభువులు, మంత్రులు చేసియుండిన సదుపదేశములకంటె పూర్తిగా క్రొత్తవికావు కాని, ఆనీతులు స్థిరముగా నాటుకొనినట్లు చెప్పగలిగిన స్థితిలో లేము కనుక వాటి చర్వణము ఇంకను అవసరమే యగుచున్నది.

రాజాధర్మకరణ్ బహాదర్‌గారు ప్రభుత్వోద్యోగులు దేశసేవయందు మహోన్నతశీలమును ఆదర్శముగా నుంచుకొనవలెనని చెప్పిరి. ప్రధానమంత్రిగారు ఉపన్యసించుచు ప్రభుత్వోద్యోగులు ప్రజాసేవకులను మాటను అన్వర్థముచేసికొనవలయుననియు, ఏప్రజల పని ఏఅధికారులకు అప్పగించబడునో ఆ అధికారులు ఆ ప్రజలకు సులువుగా అందుబాటులోనుండవలెననియు ఉపదేశించిరి.

సంపూర్ణముగా ఉద్యోగులందరును ఈ ఉపదేశముల ప్రకారము నడచుకొనుచున్నపుడు ప్రజలకు తమ అవసరములను ఆదరముతో విని ఆదరించెడి అధికారులున్నారు గనుక తమకు అన్యాయము పొరపాటుకొన కలిగినను దానిని సులువుగా తొలగించుకొనవచ్చునను సంతోషముండును. అటుతర్వాత ప్రజలలో ఒకవర్గమువారి కోరికలు మరియొక వర్గమువారి కోరికలకు ప్రతికూలములైన సందర్భములలో ఆరెండుపక్షాల కోరికలను న్యాయమార్గముగ పరిష్కారముజేసి, అన్యాయమార్గంలో ఉండేవర్గంవారు తమది అన్యాయమేనని సంతోషంతో ఒప్పుకొని తమ మార్గమును సంస్కరించుకొనేటందుకు సంసిద్ధులగునట్లు చేయగలశక్తి, నైతికబలము అధికారులలో అవసరమగును.

పూర్వమున ప్రజలకు మంత్రుల వరకు పోయి మొరపెట్టుకొన్ననేగాని, కష్టము తొలగుటయు, న్యాయము చిక్కుటయు సంపూర్ణము కాకపోవుచుండెను. దీనికి కారణము క్రింది అధికారులు ప్రజల మేలు కొరకు ఉంచబడినారను భావము అధికారులలో లేకుండుటయే. ఇవుడిపుడే కొద్దికొద్దిగా ఈస్థితి నూరుటకు ప్రారంభమైనది. కష్టములోచిక్కిన ప్రజలకు తమకష్టమును ప్రభుత్వాధికారులతో చెప్పుకొన్నందువల్ల శాంతి గలునని ధైర్యము చిక్కినపుడు ప్రధానమంత్రిగారు చెప్పినట్లు ప్రజలకును ప్రభుత్వాధికారులకును మధ్యఉండే పరస్పర దురభిప్రాయాలు తొలగి సామరస్యమేర్పడగలదు. ఇదిరాజ్యక్షేమానికి ఎంతో అపేక్షించదగినది.

ప్రధానమంత్రిగారు ప్రతి ఉద్యోగియు పై అధికారికి విధేయుడై యుండవలెనని చెప్పిరి. ప్రతి పైఉద్యోగియు తాను ప్రజాసేవకుడనను భావనకు తగినట్లు ప్రజలయెడ వర్తించుకొనుచు,క్రింది ఉద్యోగులు పైఉద్యోగులకు విధేయులై వర్తించుకొనుచో, దానివల్ల ఎంతయో రాష్ట్రశాంతి చేకూరగలదు.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

ఉగాదిసమావేశము

(స్వ-వి-) హైదరాబాదు(దక్కన్), మార్చి౩౦-

శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయమందు గతశుక్రవారమునాడు సాయంకాలమువి ఏటు చేయబడిన ఉగాదిసమావేశమునకువచ్చిన జనము నకులోపల చోటుచాలక బయటనే ఎందరో నిలుచుండవలసినవారైరి. సమావేశము సరిగా ౫౪గంటలకు ప్రారంభమగుటమంచివిశేషము- శ్రీయుత మంత్రిపగడ వెంకటేశ్వరరావుగారి స్వాగతగానానంతరము బ్ర-శ్రీ- శేలూరుసుబ్రహ్మణ్యసిద్ధాంతిగారిచే పంచాంగశ్రవణముజరుపబడెను. ఈ పంచాంగశ్రవణమందు సామాన్యజనులు ఎక్కువమంది సమావేశమైనపుడును, పురాణములు చెప్పుచున్నారను భావములో రాని జనులు ఎక్కువగా నుండునపుడును ఏరీతిగా చెప్పవలెనో హద్దులకు లోబడి పంచాంగశ్రవణముజరుగలేదు-వ్యర్థముగా సంస్కృతశ్లోకములవరుసనన్ని చదివి వినిపించుటతప్ప ,సంవత్సరంలో మొత్తముమీద దేశమునందలి భిన్న ప్రాంతములయొక్క కాలమానస్థితులు,పంటలు,ధాన్యాదులధరలుఎట్లుండునో, సాంఘిక, రాజకీయపరిస్థితులుఎట్లుండునో ఆవిషయము జనులకు మనపురాణములు విశదముచేసే యత్నముజరుగలేదు. అట్లుజరిగినచో చాలముచ్చటగాయుండెడిది- పంచాంగశ్రవణానకి మితిమీరినకాలము వ్యయమైనట్లు చెప్పవలసియున్నది-

పంచాంగశ్రవణానంతరము రసుల ప్రశ్నలు జరిగినవి. ఇద్దరు కొన్ని అంకెలను కోరుకొనగా, వారల మనస్సులలోని తలంపులను బ్ర॥శ్రీ॥ సుబ్రహ్మణ్యసిద్ధాంతిగారు ఆఅంకెల లెక్కసహాయంతో ఊహించిచెప్ప యత్నించిరి, రసులప్రశ్నలతర్వాత నిలయకార్యదర్శిగారు చిన్న ఉపన్యాసముచేయుచు ఆరోజునిలయమునకు ఎక్కువమందిజనమువచ్చి నిలయముఇటువంటిసమావేశాలకు చాలదుగనుక పెద్దభవనము ఆ॥ పరమని శ్రీరాజాబహాదర్ వెంకటరామరెడ్డిగారు వచ్చియున్న సమయంలో వీరు వాగ్దానము చేసిరనియు, అందువల్ల నూతనభవననిర్మాణానికి శ్రీరాజాబహాదర్ గారు తోడ్పడగలరని ప్రార్థించుచుంటిమనియు చెప్పిరి. తర్వాత కార్యదర్శిగారు నిలయంలో సమావేశమైన ఆంధ్రులుఇకమీద ఇంటిలోను బయటనుఎక్కడకలిసినను ఆంధ్రభాషలోనే మాట్లాడుచుండెదమని ప్రతిజ్ఞ చేయునట్లు తీర్మానమును ప్రవేశపెట్టిరి. శ్రీఖండవల్లి లక్ష్మీరంజనంగారు దానినిబలపరచిరి ఈ సంవత్సరములో ఈతీర్మానము చాలముఖ్యమైనవిశేషము-

తర్వాత నానావిధవాద్య సంగీతముజరిగెను తర్వాతజరిగిన ఇతరకార్యక్రమములో శ్రీచిరతనం వీరభద్రశర్మగారు "ఉగాదిపచ్చడి" అను శీర్షికక్రింద వ్రాసిన ఒకసీసపద్యమును చదివిపోవుచుండగా సభవారుసురల శ్రీశర్మగారినిపిలిపించి పద్యాలఅర్థముచెప్పించుకొని సంతోషించిరి. ఆపద్యమిట్లున్నది:—

సీ. అమ్లాస్మరసరుచి నరయుట సంసార
ప్రథమశోభావపత్తిని దెలుపు
మధురరసాస్వాదసుహిమకుదు ఈసణా
శ్రయపరాధీనదుస్తరత నడుపు
నింబకషాయప్రసూనంబె జీవితకథా
చరమానుభూతిసూచనల సేయు
ద్విత్రిభుటీకావ్యపాత్రమే సర్వర
విశ్వభోగాలవిధము చెప్పు

గీ. ఇటులు పచ్చడి చెప్పిన దింతియైన
గిట్ట నున్నట్టి మనుజాల పుట్టువేల
సరుగ నున్నట్టి వృషవత్సరంబు మనకు
సందు పదెండు నెలలలో నుత్సవముల
పూర్తిగావించి తాధర్మమూర్తి యగుత!

హైదరాబాదు ప్రజాపక్ష విద్యామహాసభ

హైదరాబాదు ప్రజాపక్ష విద్యామహాసభ యొక్క చతుర్థసమావేశము యొక్క ఆహ్వాన సంఘఅధ్యక్షులగు గోవిందరావు దాజీసాహెబు నానల్‌గారును, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యన్. బోరీకర్‌గారును ఇట్లు ప్రకటించుచున్నారు:—

హైదరాబాదు ప్రజాపక్ష విద్యామహాసభ చతుర్థసమావేశము పర్భణీలో బారిస్టర్ యన్. వి. నాయక్‌గారి అనంతవిజయ ఫ్యాక్టరీలో ఏప్రిల్ ౯,౧౦,౧౧ తేదులలో జరుగగలదు. ఈ ఫ్యాక్టరీ పర్భణీ రైల్వేస్టేషను ప్రక్కన ఉన్నది. ఇక్కడికివచ్చుటకు మంచి సౌకర్యములున్నవి. వి.కె. కోరట్కర్ విద్యాలంకార్, బారట్లా గారు అధ్యక్షతవహించెదరు. ఈసభకు ప్రభుత్వము నుండి అనుమతిలభించినది.

వచ్చేప్రతినిధులకు భోజనము, బసలఏర్పాట్లు అనంతవిజయ ఫ్యాక్టరీలోను, దానిప్రక్కనుండే బంగళాలోను, యుక్తాజిన్నింగ్ ఫ్యాక్టరీలో భోజనవసతులు ఏర్పాటుచేయబడును. రెండుపూటల భోజనమునకు రోజుఒకిరుసుము ౧ రూపాయి. వాలంటీర్లు ప్రతినిధుల సేవకు సంసిద్ధముగానుందురు. సభలో వాల్గొనవలచేవారు భోజనము, బసలఅవసరములనుగూర్చి ఆహ్వాన సంఘమువారికి ముందుగా తెలియబరచినచో చాలసౌకర్యముగా నుండును, గౌరవప్రేక్షకులఫీజు రూ౫లు.

పర్భణి హైదరాబాదునుండి మన్మాడుకుపోయ్యేచిన్న రైలుమీద ఉన్నది. ఈసభకుపోవుప్రతినిధులకు మాధవనగరతిలో రానుపోను ౧½ఛార్జీకి, టిక్కట్లు రైల్వేవారు ఒప్పుకొన్నారు. ఈటిక్కట్లు మార్చి౨౭ తేదినుండి ఏప్రిల్ ౧౮వ తేదివరకు ఇవ్వబడును. ఏప్రిల్ ౧౯వ తేది అర్థరాత్రిలోగా తిరుగు ప్రయాణము ముగించుకోవలసియుండును. గవర్నమెంటులోను, ఆఫీసులలోను ప్రయాణంచేయువారు మహాశ్రమ సమయానికి లభించే ఈక్వార్ట నిలువులకై యిచ్చే చౌకైన టిక్కెట్ల లాభంపొందవచ్చును. బస్సులలో కూడ ఇటువంటి ఏర్పాట్లుచేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి.

"ఆదిహిందువులలో విభేదములు తొలగించు యత్నము"

అధ్యక్షులవారి సవరణ

ఆదిహిందు యువకుల పక్షమున మార్చి ౧౬ వ తేదిన సికింద్రాబాదు శ్రీచెన్నకేశవస్వామి దేవాలయములో నాఅధ్యక్షతనజరిగిన అంతరంగికసభ యుద్దేశ్యము కేవలము స్వజాతీయులలోనున్న విభేదములనుతొలగించివివిధపార్టీలలో మైత్రికలుగజేయుటమాత్రమేయుండెను. కానిసంఘాలకుపేరుపెట్టుటకుగాను, లేక బి. యస్. వెంకటరావుగారు అధ్యక్షులుగానున్న "డిప్రెస్డుక్లాసెస్ అసోసియేషన్" పేరుమార్చుటకు గాని ఆసమావేశముజరుగలేదు. ఒకసంఘముపేరు మార్చవలసియున్నచో ఆసంఘసభ్యులనందరిని ప్రత్యేకముగ ఆహ్వానించవలసియుండును. అట్లుచేయువిధముగ నవారిపుణ్యనామము మార్చుటకు వీరికిఅధికారమెట్లుకలుగును? అదిశుద్ధఅబద్ధము-

రెండవది:- అందరిలో మైత్రీభావము కలిగించుటకుఉద్దేశించిన సమావేశము యుద్ధసన్నద్ధులను వదలిపెట్టుటసంభవమా? అట్లుచేయుటసమంజసమేనా? శ్రీ బి యస్. వెంకటరావు, జే. హెచ్. సుబ్బయ్య గార్లు ఒకేసంఘానికిచెందినా ఆదిహిందుజాతీయులే గాన వారియుభయులలో ఐక్యత కలిగించుటకూడ నాసమావేశయుద్దేశ్యములో నిమిడియుండెను-

మొదటచెప్పబడిన సమావేశయుద్దేశ్యమును నెరవేర్చుటకై బోడ నరసింహులుగారొక తీర్మానము ప్రవేశ్యపెట్టిరి. అందులోవివిధపార్టీలవారిని సమాధానపరచుటకు ఒకకమిటీనియమించుకొనుట ఉండెను. ఈకమిటీకి—"డిప్రెస్డుక్లాసెస్, ఆదిహిందు" ఈరెంటిలో నేనామము నుంచవలయునని కొంతవాదనజరిగెను. అటుపైనవోటింగుపై పెట్టబడెను. సమావేశములో చాలమంది "ఆదిహిందు" పేరునువోటిచ్చినందున యొకసంఘానికే కొ అసమ్మతి తెలుపవలెను. ఆదిహిందు "Compromising Committee" సమాధానపర్చగమాత్రమే నియమించబడెను.అంతవ ఆమోదించితర్వాత గవర్నరు సభ్యులతో కమేటీయెన్నుకొనబడెను. ఈఆదిహిందు కాంగ్రెసుపైనింగు కమిటీని సమావేశపరచుటకును ఈత్రివర్ణపత్కశ్రీ రాలు జరుపుటకును పి. నరసింహ

హైదరాబాదు బజారు ధరలు

తేది ౨౬-౩-౫౦ ఫ.

పల్లా ౧కి ౧౨౦ సేర్లు తూకము గలలన్నీ హాలీక.

బియ్యము	పల్లా ౧కి ధర రూ	అ	పై	
కిచిడీ సాంబర్లు	౨౬	౦	౦	
సంబ్ర	౨౪	౮	౦	
ఢిల్లీలోగాలు	౨౩	౦	౦	
రాం సాగర్లు	౧౯	౮	౦	
నాజ్ క్రాం	౧౮	౪	౦	క్రొత్తవి
	౨౧	౮	౦	పాతవి
అర్కాటి	౧౮	౦	౦	క్రొత్తవి
	౨౨	౦	౦	పాతవి
కోనామణి	౧౬నుండి ౧౮			క్రొత్తవి
బుడుములు	౧౫	౦	౦	
దేశావరి	౯౬	౦	౦	
గోధుమల షర్బతి	౧౩	౮	౦	
బన్సీ	౧౩	౦	౦	
బస్కారీ	౧౬	౮	౦	
పోటియా	౧౫	౦	౦	
ఎర్రగోధుములు	౧౪	౮	౦	
జొన్నలు	౯	౦	౦	
తెల్లజొన్నలు	౧౦	౮	౭	
పచ్చజొన్నలు	౩	౮	౦	
మడికట్టుజొన్నలు	౩	౨౨	౦	
సెనగలు	౧౩	౮	౦	
కందులు	౮	౮	౦	
మినుములు	౧౧	౬	౦	
అలచలు	౧౨	౮	౦	
సజ్జలు	౩	౪	౦	
కుసుములు	౩	౧౪	౭	
పప్పు				
సెనగపప్పు	౧౫	౮	౦	
కంది ,,	౧౪౦		౦	
పెసరపప్పు ,,	౨౦	౦	౦	
అంక ,,	౧౧	౪	౦	
మినుప ,,	౧౮	౦	౦	
పెసర ,,	౧౮	౮	౦	
బెల్లము	౧౭ ౦ ౦	౮	౦	
ఉప్పు	౧	౨	౧౩	౦
పుల్లగడ్డ	౫ ౪ ౦ నుంచి ౫ ౧౨ ౦వరకు			
తెల్లఎరుపు	౧౨ నుంచి ౨౧ వరకు			
చక్కెర రమువుము (౪౦ సే)				
జావా ,, ,,	౧౪	౦	౦	
బొంబాయి ,, ,,	౧౩	౧౪	౦	
మద్రాసు ,, ,,	౧౩	౧౫	౦	
నిజామాబాదు ,, ,,	౧౩	౧౨	౦	
బూరగక్కర ,, పల్ల	౧౩,	౧౨	౮	౦
దగ్గచక్కెర ,(౪౦ సే)	౧౬	౧౨	౦	
ఎల్లిగడ్డ ,౧ మనే	౧	౮	౦	
అల్లం ,, ,,	౧	౧౨	౦	
మణుము ౧౨ సే				
కొబ్బరినూనె	౪	౮	౦	
కుసుమనూనె ,,	౩	౪	౦	
నువ్వులనూనె ,,	౩	౧౨	౦	
వేరుసెనగనూనె ,,	౨	౮	౦	
పుంటినూనె ,,				
కిరోసిన్ (గ్యాస్),, డబ్బా ౧కి				
నెయ్యి దినుసుము ౪౦ సే				
నిదరునెయ్యి ,, ,,	౪౨	౦	౦	
తెలంగాణా ,, ,,	౩౯	౦	౦	
వనస్పతి డబ్బా ౧ కి ౧౧	౨	౦		
బంగారు తు ౧కి	౫౨	౦	౦	
వెండి ౧౦౦ తు	౩౧	౧౪	౦	
తు ౧కి	౦	౧౧	౬	
సవరిన్ ౧కి కల్దారు రూ	౨౫	౮	౦	
నూరకం				
హాలికి కల్దార్లు	౧౫	౧౪	౬	
కల్దారుకు హాలీలు	౧౫	౧౩	౬	
ఆముదాలు బస్తా	౧౧	౪	౦	
వేరుసెనగ	౮	౪	౦	
బిస్సెలు పల్లా౧కి	౮	౪	౦	
పప్పు పల్లా౧కి	౭౨	౧	౦	

గమనిక: —

ధరలు శ్రీశైలనంతవరకు సరియైనవిగా తెలుపుచుందుము. అయినను ఏమైన పొరపాట్లుండిన దానికి పత్రికవారు బాధ్యులు కారాదు.

హైదరాబాదు ప్రజాక్షేమనియమావళి క్రిందచర్యలు

క్షమాపణపై నిందితులచర్యలు

హైదరాబాదు మార్చి ౨౫

హిందూబుల్ డీపో యజమానులపై హైదరాబాదుప్రజాక్షేమనియమావళిలోని ౨౯ వ ఘాక్రింద నిషిద్ధగ్రంథాలుఉంచుకున్నారను నేరము మోపబడి నగరపోలీసు ప్రధానాధికారికిడిక్క విచారణకు తేబడగా, నిందితులు క్షమాపణ తెలిపి, ఇకముందు ఇట్టినేరము చేయమనియు, నిషిద్ధగ్రంథాలను అమ్మెయుద్దేశ్యము తమకులేదనియు మాటచ్చినందువల్ల, న్యాయాధికారిగారు ఇకముందు ౬ నెలలలో ఇట్టినేరము చేసినచో రూ ౫౦౦ జుర్మానా విధించబడునను హెచ్చరికతో నిందితులనువదలిపెట్టిరి.

రెడ్డిబాలికల వసతిగృహం

(నారాయణగూడెము)
హైదరాబాదు (దక్కన్)

హైదరాబాదులోని బాలికలఉన్నతపాఠశాలసమీపమునకే విశాలమైన రెడ్డిబాలికలవసతి గృహమునిర్మింపబడినది. విద్యుద్దీపములతోను తదితరసౌకర్యములన్నింటితోను విద్యార్థినుల నివాసమునకేర్పాటులు గలవు. తేయింబవళ్ళ వసతిగృహమున సేనుండి విద్యార్థినుల అభివృద్ధినిగమనించుటకేర్పాటుచేయబడినవి. నెల ౧కి రూ ౧౦ మాత్రమే జీతములలో నుండువారుఇట్టిదివ్యాసౌకర్యముల లాభమును ఉపయోగించుకొనవలసినదిగా కోరుచున్నాము

రామలింగారెడ్డి
కార్యదర్శి

కన్నడ ప్రాథమికపాఠశాల ప్రారంభోత్సవము

హైదరాబాదు(దక్కన్) మార్చి ౨౯ తేదీఅందాలో కన్నడ ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవము దానికి మహారాజా కిషన్‌ప్రసాద్‌బహాదర్ గారి యస్టేటు పెషకారిజడ్జిగారు గుండేరావుగారు ఏర్పాటుచేసిన [illegible] జరిగెను [illegible] [illegible] దయచేసిన వారు [illegible] కన్నడీలలో విద్యావ్యాప్తికై [illegible] తెలియుచున్నది.

హైదరాబాదు కన్నడ సాహిత్య మందిరము యొక్క [illegible] మార్చి ౨౫ ౨౭, ౨౮ తేదిలలో [illegible]

అనంతరము అధికారులకున్నయుండెను సంఘాన్ని యుక్తులలో [illegible] చెందుట తప్పుపొరపాటు. సంఘాన్ని స్థాపించుటకు బహిరంగసభ సమావేశపరచ నవసరముండును.

యం. బి. గౌతమ.

హైదరాబాదు యుద్ధ సహాయనిధి

హైదరాబాదు యుద్ధసహాయనిధికి ౧౯౪౧ ఫిబ్రవరి ౧౭వ తేదివరకు హాలీ రూ. ౨౫౭౫౪౩౭-౮-౬, కల్దారు రూ. ౨౫౪౮౫౩-౯-౩ లును ఒకే సారిచ్చినవేకాక విరాళముల వల్ల చేరెను. నెలనెలకు విరాళములవల్ల హాలీ రూ. ౧౦౪౫౫౧-౧౬-౦లును, కల్దారు రూ. ౯౪౬-౫-౧౫-౦లును చేరెను. ఫిబ్రవరి ౧౭వ తేదితర్వాత మొత్తము హాలీ రూ. ౩౫౪-౫-౫-౬లును, కల్దారు రూ. ౩౪ ౪౧-౩-౧౧౦లును చేరెను. ఇందులోనుంచి ఒకగుమాస్తాకై ఖర్చు హాలీ రూ. ౧ ౪-౨-౫-౯లు, అమ్మి ఖర్చులు హాలీ రూ. ౩౦-౦-౩లుకాని మొత్తము హాలీ ౨౪౪౪౫-౫-౭-౫లును, కల్దారు రూ. ౩౯౪౭౪-౩-౬న్ను ఖర్చుచేయబడినవి. పోగా బ్యాంకులో హాలీ రూ. ౧౧౯౭-౫౯-౧౦-౧లు, కల్దారు రూ. ౨-౨౫౪-౦-౪లున్ను ఉన్నవి.

ఇందులోనుండి లార్డుమేయరునిధికై ౧౦౦౦౦ పౌనులు, నావికులను తయారుచేయుటకై నేవీ లీగుకు ౫౦౦ పౌనులు, శత్రుచర్యలవల్ల సామాను కోల్పోయిన గర్ల్ గైడ్సు (సెయింటు జాన్ సరిఫ్) వారికి ౧౦ పౌనులును చెల్లించబడు చున్నవి.

—

బ్రిటనుకు హైదరాబాదు వారిచే విమానాల సమర్పణ

బ్రిటిషువిమాన శాఖకు కృతజ్ఞత

బ్రిటిషు ప్రధాన విమానశాఖ మంత్రి లార్డు బీవర్ బ్రూక్ గారు హైదరాబాదు సంస్థాన ప్రధానమంత్రియగు సర్ అక్బర్ హైదరీగారికి లండనునుండి ఫోనుచేసి కృతజ్ఞత తెలిపిరి. "హైదరాబాదు", "దక్కను" అనుపేర్లు గల రెండు విమానాలకై హైదరాబాదు వారిచే నిధినుండి ధనము పంపినందుకు అభినందనలను, కృతజ్ఞతలను తెలిపి హైదరాబాదు సంస్థానపు ఔదార్యానికి బ్రిటిషుప్రజలు జయముపొందువరకు పట్టు దలతో పోరాడగలరని తెలిపినారు.

—

ఉల్లాసమును కలుగజేయు ఈకొబ్బరినూనె సాంపూను ఉపయోగించి మీ అందమయిన కురులు ఊడిపోకుండ కాపాడుడు.

మా ఇతర కేశసౌందర్యోపకరణములు ప్రియమైన నారికేళ కేశతైలము "జై, సాధకములు, లైమ్ అండ్ గ్లిసరీన్, బ్రిలియంటైన్, ప్రతిగొప్ప అంగడిలోను దొరుకును. ఎల్లప్పుడు దొరుకుస్థలము.

టాటాలిమిటెడు వారు

A TATA PRO

జాతీయవారము

సోదరీమణులకు విజ్ఞప్తి

హైదరాబాదు (దక్కన్) ఖాదీప్రచారసంఘ సంయుక్త కార్యదర్శిని జ్ఞానకుమారి గారిట్లు ప్రజలకు విన్నవించెను.

భారతదేశ చరిత్రలో ౬ వ ఏప్రెలు తేదీ ప్రత్యేక ప్రాముఖ్యమువహించియున్నది. ఈ ప్రాముఖ్యమునుపురించి ౬వ ఏప్రెలునుండి ౧౩ వ ఏప్రెలువరకు ఈజాతీయవారము పేరున దేశముయొక్క దారిద్ర్యము, స్వాతంత్ర్యము జ్ఞాపకముంచుకొనుటకు ప్రతిజ్ఞను క్రొత్త ఉత్సాహముతో నిలుపుకొన్నగ ఖాదీప్రచారము, దానిఉపయోగము హిందూముస్లిం ఐకమత్యము మున్నగు నిర్మాణకార్యక్రమమును దేశమునకు స్వతంత్రతకొఱకు యుటకు యేర్పడియున్నది. ఈభారతదేశము పుట్టినపెరిగి, ఇచట నెలకొనియున్న భారతీయుడు తనదేశవిముక్తికై శ్రమచేయకయుండగలుగునా? స్త్రీసమాజముకూడ యిదులోచేరియున్నదేగదా. వీరు మాత్రము ఈ పవిత్రమైన కార్యములో పాల్గొనకపోవుదురా? వీరుఅతిఉత్సాహముతో దేశభక్తియందునకై పాటుపడుచున్నది లోకవిదితమైనసంగతి.

సోదరీమణులారా, హైదరాబాదులో యీజాతీయవారముయొక్క కార్యక్రమము ఉత్సాహపూరితమైనసోదరీమణుల సహకారముతో జయప్రదముగ నడుపబడుచున్నది. దేశముయొక్క దారిద్ర్యమును, అజ్ఞానమును పారద్రోలుటకు యిక్కడిసోదరీమణులున్న ఖాదీయున్నరుసుమలలో భాగస్థులై తమదేశాభిమానమును వ్యక్తపరచుచున్నారు. ఈ సమయమున మనమాయొక్క దేశస్వాతంత్ర్యమున నారీమణులు తమ బాధ్యతను తెలిసికొనవలయును. ఈబందోబస్తుకాలమున మేలుకొనియున్న ధర్మము నిర్వహించవలయును. ఈజాతీయవారము అత్యంతఉత్సాహముతో జరుపవలయును. అందుచేత ఈజాతీయవారములో సోదరమణులు దానికార్యక్రమములో పాల్గొనగలరనియు, ఖాదీప్రచారముచే, ఖాదీ కొనుటచే, దేశదారిద్ర్యమును పారద్రోలుటకు సహాయపడగలరని ప్రార్థించుచున్నాను.

—

డాక్టర్లు మలేరియాతో పోరుట

ఆలసి, నిర్బలమైన నరము హెచ్చుగ సేవచేయుట సుద్ధసాధ్యమైనది.

మనదేశములో ప్రతిసంవత్సరము మలేరియాచే 10 లక్షలమైగా చనిపోవుచున్నారు. లక్షలజనము ఆరోగ్యమును కోల్పోయి ప్రజలరక్షణ కబడియుండును.

జ్వరము దేహమును సిథిలముగాజేసి జీర్ణశక్తి తగ్గించును. అనవసరముగ అవసరమైనపుడు శక్తిని దానితీసుకొనజాలదు.

రోగి ఆసుపత్రుల నా తీసుకొందుకు ఒకఆరోగ్యమున్నవి డాక్టర్లు గ్రహించియున్నారు. ఇది యే పరిస్థితులు. అందుకనబడిన దేహమునకు కావలసిన పదార్థములు దీనిలోనివుండి శక్తిని ఏలాటి హానికలుగకుండ సులభముగాజేసి సకలాంగములను పుష్టినిచ్చును. మలేరియానుండి విముక్తికై ఇప్పుడు పౌష్టిక ఔషధములను వేలకొలది డాక్టర్లు తమ రోగులకు ఇచ్చుచున్నారు. సిఫారసుచేసిన డాక్టర్లను కొనియాడుచున్నారు.

పర్భణీజిల్లాలో మలేరియా నివారణకార్యాల ఫలితము

పర్భణీజిల్లాలో హింగోలి, కొలమూరి, జింతూరు తాలూకాలలో మలేరియా ఎక్కువగుటచే ఆ కాలమున నిజాంప్రభుత్వఆరోగ్యశాఖవారు మలేరియానివారణ కార్యాల నేర్పాటుచేసిరి. దానికై లోకల్ఫండుశాఖవారు 3 ఏండ్లకుగాను రూ. ౧౫౦౦౦లు మంజూరుచేసిరి.

గతసంవత్సరములో చేసిన పనులఫలితములిప్పుడు తెలిసినవి. ఒక్కొక తాలూకాలో ఒక్కొక కేంద్రానిక అనుగ్రామములగల రెండేసికేంద్రాలలో మలేరియానివారణ కార్యాలు ఏర్పాటుచేయబడినవి. ఫలితము ఉత్సాహకరంగానున్నది. ఆ కేంద్రాలలో ఇదివరలో ప్రతిశతము ౫౦ లెక్కనవుండినరోగులు ఇప్పుడు ప్రతిశతము ౩ కు తగ్గినది. ఈటోలి, సోగాపూర్, కోకా, సోన్గర్ ఖేడా, ఉమ్రా, జౌలఫ్ మున్నగుగ్రామాలలో ఈ రోగము లేకుండా పోయినది. మూడుతాలూకాలలోను మలేరియాతోలివ్యాపించిన సంఖ్య చాలాతగ్గినది. ౨౦౪ గ్రామముల రోగులకు మలేరియాకై పూర్తిచికిత్స చేయబడెను.

ఇదివరలో వ్యాధులు గుర్తుపెట్టు వీలైనట్టి ౪౦౦ గుంటలు శాశ్వతంగా పూడ్చివేయబడినవి.

—

యుద్ధసహాయము

సికింద్రాబాదుమార్చి ౨౮

సికింద్రాబాదులో యుద్ధసహాయానికై ధనము జనుచేయుటకొరకు సంఘము గౌ. రెసిడెంటుగారి సతి గారి అధ్యక్షతలో ఏర్పడినది. ఆ సంఘమువారు ఒక తోటలో ఉన్న వినోదాల నేర్పరచి నాలుగు దినములనుండి ఫీజు రూపంగా దాదాపు ౨౭౦౦౦ రు. వసూలుచేసియుండిరి. ఈ ధనమునకు దీనికి సంబంధించిన వేళ్లనుతులు ఇచ్చివేయబడియుండెను. మరల అందుసంఘముయొక్క తుదిసమావేశములో ఆ ౯౦౦౦ లను విమానదాడులవల్ల బాధపడినవారికి ఇచ్చుటకు తీర్మానము చేయబడెను. అంతటితో ఆ సంఘము రద్దుచేయబడి, దానిస్థానంలో సికిందాబాదు యుద్ధసహాయసంఘమనునది ఏర్పాటుచేయబడినది.

—

జాతీయ గ్రంథములు

హైందవ ధర్మవీరులు	౦-౬-౦
పాశ్చాత్య స్వతంత్రములు	౦-౫-౦
కమాల్ పాషా జీవితము (రెండు భాగములు)	౦-౧౨-౦
ప్రజలు—ప్రభుత్వము	౦-౬-౦
జౌన్ను సంస్థానము	౦-౫-౦
కాంగ్రెసుసంస్థానములు	౦-౬-౦
సంస్థానసమస్యలు	౦-౬-౦
గాంధీమహాత్ముడు (రెండుభాగములు)	౦-౧౨-౦
సభ్యులకు ప్రత్యేకకాల	
వార్షికచూల్యము	రు ౧-౮-౦లు

దేశోద్ధారక గ్రంథమాల
సికింద్రాబాదు.

వరంగల్లు

వర్తకోద్యోగ సంఘము

[స్వ వి.] మార్చి ౨౮

విక్రమసంII ఫాల్గుణబII౧౧ ఆదివారంరోజున శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయమున వరంగల్లు వర్తకోద్యోగసంఘసభ్యులు సుమారు ౨-౩ వందలకుపైగా ఉదయం రెండుగంటలకు సమావేశమైరి. కిరాణం, మనియారం, కమీషన్, అడ్తి, ఇనుపవస్తురా దుకాణములలోగల ఉద్యోగులకు యజమానులు సెలవుయిచ్చి దుకాణములు కట్టివైచిరి కాని, బట్టలదుకాణముల అధికారులు మాత్రము ఆదివారంసెలవు యివ్వకపోవడమువల్ల పై ౨-౩ వందలఉద్యోగులు వారలవద్దకువెళ్లి నచ్చచెప్పచాలామట్టుకు దుకాణములుకట్టివేయించిరి కాని మ.రా.శ్రీ అల్లాడికేదారి బట్టలదుకాణముగారి వద్దకు ఉదయంగంటలకుపోయి ౧-౨గంటలవరకు నచ్చచెప్పితిగాని వారికి పరిపూర్ణానుగ్రహముగలుగనందున, పోయినఉద్యోగస్థులు యావన్మందిచింతించుచు శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయమునకువచ్చి, వచ్చే ఆదివారమైనను వారికి పరిపూర్ణానుగ్రహము కలుగవలెనని భగవంతుని ప్రార్థించిరి.

వరంగల్ వర్తక సంఘమునందు శివ, కేశవ, మతభేదములు

ఈగ్రామమున ఒకసంవత్సరము క్రిందట వర్తకసంఘమొకటి, స్థాపించి బియ్యం, శెనగపప్పు, అపరాలు, వగైరా బంకీం-౧-౨ అనగా ఒకపైసాచొప్పున రుసుముతీసి, దినుసులకు ఆరుమాసములవరకు వర్తకులందరివద్దను మూడువాల్లు కేయాసాయీలు వసూలు చేసియుండిరి. కాని నాల్గుఅయిదుమాసములనుండి కర్తలలో భేదాభిప్రాయములు, అనగా శైవ,వైష్ణవభేదములు కలిగి, లోగా ఒకొకరప్రెసిడెంటు గారికాలంలో శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయమున శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారిని స్థాపించినప్పుడు, జనార్దనస్వామి విగ్రహమును తెప్పించి, తనచోటుకూడ ఏర్పాటుచేసి. ఏకారణముచేతనో స్థాపించనందున, ఆట్టిజనార్దనస్వామిని స్థాపించువంతవరకు వైష్ణవమతస్థులు డబ్బుయివ్వకపోవడమేగాకుండ సంఘముతో అవసరములేదని మానిరి. వీరితోపాటు మిగతాకర్తకులందరు డబ్బుయివ్వడంలేనందున ఈఫాల్గుణబII౧౧ఆదివారంరోజు మII రాII కొమురవెల్లికొత్తయ్యగారిభవనములో సంఘస్థాయిసభముచూడ సమావేశమై రెండుగంటలసేపుగా చర్చజరిగినదికాని అసలువిషయంపూర్తిగానందున. వృషసంII చైత్రశు-౧లు ఆదివారం

ఆష్టమాంధ్రమహాసభ

శ్రీరావినారాయణరెడ్డిగారిఎన్నిక

సూర్యాపేట ౨౦-౩-౪౦

సూర్యాపేటతాలూకా ఆంధ్రజనసంఘము ది ౧౭-౩-౪౦ తేదిన రాబోవుఅష్టమఆంధ్రమహాసభ అధ్యక్షపదవికి శ్రీరావినారాయణరెడ్డిగారిని ఎన్నుకొని, శ్రీనారాయణరెడ్డిగారిపేరును జిల్లాసంఘమునకు సూచించినది.

ఇట్లు

వి: భాస్కరరావు.
సంయుక్తకార్యదర్శి,
సూర్యాపేటతాలూకా
ఆంధ్రజనసంఘము

మరల సభజరుపుటకు నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

జూవ్వా ఆట

వరంగల్ తాలూకాలోచేరిన కొగిల్వాయి ప్రాంతంలోగల చంద్రగిరి గట్టునరసింహస్వామి తిరునాళ్ళ ఫాల్గుణశు౧౫లనుండి ప్రారంభమయ్యెను. ఇందుకు మేము కొలదిస్నేహితులతో తిరునాళ్ల చూచుటకై వెళ్ళితిమి. దేవదర్శన నిమిత్తమై ఆలయమునకు వెళ్లుత్రోవలో ఒకవ్యక్తి "జూవ్వా బాజీ" [మూడుకమ్మలఆట] ఆడుచుండెను,ఏమిటాయని చూచి విద్యావిహీనులై కడుపేదలగు రైతుకూలీలవద్దయిట్టిఅన్యాయమువలదని చెప్పుచూవుండగా నామిత్రుడొకడు నావిపదిరూపాయిలు తీసుకొనిపోవచ్చినను యివ్వకపోయెను, శేరిచోపాడిచె ద''నని అంబియాత్రీని పొమ్మనవచ్చెనని తెలిపెను.

ఇదివిని మేము రూపాయిలు యివ్వమనియు, ఆటవలదనియుచెప్పుచుండగా ఒకరు మామూలివ్యక్తిలాగొచ్చి యేమిటాయనివిచారించగా, మాచేతులుపట్టుకొని "పనికచేరికి" అనిఅనెను. అంతలో మేము 'నీవుయెవరవుకారణమేమి' అని అన్నంతలో గబగబఅప్రక్కనగుడిసెలోనికివెళ్ళి పోలీసుడ్రెస్సు వేసుకొనివచ్చి తమాషాచెప్పెదననెను. ఆందులకు ప్రభుత్వమునకు వ్యతిరేకముచేయువలదని, తగుమార్గమున నచ్చచెప్పినను, వినక సుంకరవాన్ని పిలిచి గుట్టపైనుండిపంపగొట్టుటకు ప్రయత్నించిరిగాని విఫలులైరి. దయామయులగు మా.సు.వ. నిజాంసర్కారువారు జూవ్వాలు పెట్టించి. పల్లెటూరిప్రజలను మోసగించుచూ, మరియు డబ్బుపోయి మొరపెట్టుకొనవచ్చిన ప్రజలను దండించుచున్న యీ ఆటపటులపై తగుచర్యగైకొని ప్రజలదురవస్థలు బాపగలరని ప్రార్థన,

కలవరాల జాగీరుదారుపై దావా

జాగీరుదారు కసలు జప్తుచేసే హక్కుకలదా?

(విశేషరి) నాగరకర్నూలు, ౧౦-౬-౪౦ఫ.

జాగీరుదారునివృత్తస్వలనసరించి, కలవరాలజాగీరుఅధికారులు, గొర్రెకుమేకకు ౦-౦-౩చొప్పున పుల్లరివసూలుచేయవలెనను కోర్టుఆఫ్ వార్డ్సు వారితీర్మానమునకు వ్యతిరేకముగా, గొర్రెకు ౧౦-౧-౦ మేకకు౧౦-౨-౦చొప్పున వసూలుకు ప్రారంభింపగా, గొల్లలు మాల్గుజారీలో దరఖాస్తుపెట్టుకొనిరి కాని ప్రయోజనము కలుగలేదు. ఈఅవకాశము మాచుకొని జాగీరు అధికారులు ౨౫గొర్రెలనుజప్తుచేసి హర్రాజు చేసిరి. దానిపై కలవరాలగొల్లలు నాగరకర్నూలు మునసిఫ్‌లో జాగీరుదారుపై దావాచేసిరి. ౧౦అన్యాయముపొంది నగొల్లలందరుకలిసి ఒకేదావాచేయవచ్చునా? ౨ గొర్రెకు ౦-౧-౦మేకకు ౦-౨-౦ చొప్పునవసూలుచేయుహక్కు, జాగీరుదారుకుగలదా? ౩జాగీరుదారుకుజప్తుచేసి హర్రాజుచేయు హక్కుగలదా? యనుఅంశములపై విచారణజరుగుచున్నది.గడచిన ౨౫-౫-౧౯౪౦ఫసలిలో జన విచారణగొంతజరిగి మొదటిఅంశముపై గొల్లలందరుకలసి, ఒకేదావాచేయవచ్చునని తీర్మానించబడినది. మిగతారెండు అంశములగూర్చి విచారించుటకు ౧౮ ౬-౧౯౪౦ఫ నాటికి వాయిదావేయబడినది. ఉభయపక్షము అవారును, స్థానిక వకీలు నేగాక, హైదరాబాదు నుంచికూడ వకీలును తెచ్చుచున్నారు. ఈ దావా ఫలితముగూర్చి జాగీరుప్రజలందరు ఆతురతతో ఎదురుచూచుచున్నారు.

ముదిరాజకులసోదరులకు విజ్ఞప్తి

నిజాంరాజ్యవాసులగు ఎనిమిదిలక్షల ముదిరాజకుల సోదరుల పురోభివృద్ధికై రానున్న తీరుసెల్‌౧౦,౧౧ తేదులలో నిజాంరాష్ట్ర ముదిరాజమహాసభజరుపనెంచి యీమహాసంఘము, ప్రచారకసంఘమునుఏర్పడి మహాసభనుదిగ్విజయముగ కొనసాగింపచేయుప్రయత్నములను, కరపత్రములు, పత్రికాప్రచారములనుచూచి మేముమిక్కిలి సంతోషించుచున్నాము.కులసోదరులెల్లరు కులాభిమానముంచి మహాసభనుజరుప సర్వవిధముల తోడ్పడప్రార్థించెదను.

కిష్టయ్య, వకీల్
మహబూబునగరము

విషాదము

కోగిపేట ఫాల్గుణ బ౬

ఇక్కడి పద్మశాలియువజనసంఘము సమావేశమై ఈక్రిందితీర్మానము చేయబడినది:

ఆంధ్ర పద్మశాలి యువకమహాసభాధ్యక్షులును, కులాభిమానధురంధరులును పద్మశాలిపత్రిక సంపాదకులలో నొకరును యువకశిరోమణి శ్రీమాన్ గుంటకవుకయ్యపంతులు గారి ధర్మపత్ని .... యకాలమరణమునకు యీసంఘము చాలావిషాదపడుచు సహధర్మిణీ వియోగదుఃఖాబ్ధిలోమునిగియున్న శ్రీపంతులుగారికి వారికుటుంబమునకు మా సానుభూతిని తెల్పుచు మృతాత్మకుశాంతినొసగుటకై పర్మేశ్వరుని ప్రార్థింపుచున్నాము.

ఓ. సం. ఆంధ్రమహాసభ ఆపుదలచే ఆగ్రహము

షక్షితాలూకా ఆంధ్రజనసంఘ కార్యనిర్వాహక సభవారి తీర్మానము

షక్షితాలూకా ఆంధ్రజనసంఘ కార్యనిర్వాహకసభ-౨౦ అర్ధిబెహస్తు తేదిన తీవీనగరమునందు సమావేశమైనది. సభముగ్గురిలో తొమ్మండుగురుసభ్యులుహాజరైరి. సంఘస్థాపనజరిగి మాసమునకైంది, ఈకాలములో ౨౫౦మంది ప్రాథమిక సభ్యులుచేర్చబడిరని కార్యదర్శిగారు నివేదించిరి, లెక్కలు ఆంగీకరింపబడెను, నల్లగొండ, వరంగల్లుజిల్లామహాసభలకు ప్రభుత్వమువారువిధించినషరతులు' ఆనాచరణయోగ్యముగను, ఆంధ్రమహాసభకార్యకర్తల ఆత్మగౌరవమునకు భంగకరముగాయున్నవని సభవారుఅభిప్రాయపడుచు, వెంటనే ఏలాటిషరతులులేకుండా సభలకు అనుజ్ఞనొసంగుటకై ప్రభుత్వమువారు కోరబడిరి. అష్టమాంధ్రమహాసభ అధ్యక్షతకై ఒకతీర్మానముద్వారా అత్రాఫుబల్దాజిల్లాసంఘానికి సూచింపబడెను.

ఏదుగని నారాయణ
కార్యదర్శి.

దేశ్ముఖ్ హత్యకై మరణదండన

హైదరాబాదు, మార్చి ౨౦

మెదకు గౌ॥ సెషన్‌జడ్జిఅగు పింగిలివెంకటరామారెడ్డిగారు మార్చి ౧౫ వ తేదిన ఒకదేశ్ముఖ్ హత్యాభియోగములో మరణదండనతీర్పు నిచ్చిరి. పోలీసువారిఆరోపణఏమనగా, పర్గిలో హజరతు పీర్ నామతుల్లాషా అనువారుండిరి వారికి చాలమంది శిష్యులుండిరి. షా గారిమరణానంతరము శిష్యులువారికొకసమాధికట్టించిరి: వారిపక్షాన కొన్ని భూములుకూడ కొనబడినవి. ఆ భూములు వారికుమారుడగు మహమ్మదుఇబ్రహీం అనువారివశంలోనుండెను. వాటిని పర్గిదేశ్ముఖు అగు రామకృష్ణారెడ్డి గారికి గిర్విగా పెట్టిరి. శ్రీ॥ శే॥ షా గారిభార్య. కూతుండ్లపక్షాన రామకృష్ణారెడ్డి గారికొకనోటీసుపంపబడెను అందులోఆ షా గారకూతుండ్లుకూడ షా గారిఆస్తిలో మహమ్మదుఇబ్రహీంతో పాటు హక్కుదారులని తెలుపబడెను. రామకృష్ణారెడ్డిగారు ఆహక్కునుఒప్పుకొనలేదు ఇందుచేతఉభయపక్షాలవారికిని వైరముపుంటుండెను. ౧౩౪౯ ఫ. తీరు ౯ వ తేదిన రామకృష్ణారెడ్డి గారు ఒకమితునితోకలిసిఅభూమివద్దకిపోయినపుడు, మహమ్మద్ఇబ్రహీం తనభాయిగు మహమ్మదుఇస్మాయిల్‌తోను షేక్ దావూదు అనువతనితోనుపోయి రెడ్డిగారిపై తుపాకులు(పేల్చెను అందుచేరెడ్డి గారికి గాయాలయ్యెను రెడ్డిగారిని ఆస్పత్రికితీసికొనిపోయినపుడు పర్గిమున్సిపు గారు వారివాఙ్మూలముగైకొనిరి. తర్వాతరెడ్డిగారు మరణించిరి పోలీసువారు ఇస్మాయిల్‌ను, దావుదుసుపట్టుకొని హత్యాభియోగముచేసిరి, ఇబ్రహీం పారిపోయెను. ఇదిపోలీసువారి కథ.

గౌ॥ సెషన్సుజడ్జిగారు అభియోగమువిచారించి మహమ్మదుఇస్మాయిల్‌కు మరణదండన, షేకుదావూదుకు యావజ్జీవకారాగారవాసశిక్షవిధించిరి.

జాతీయ సప్తాహము.

హైదరాబాదు దక్కను మార్చి౨౯:

౧౯౧౯ సంవత్సరము ఏప్రిల్‌మాసములో పంజాబురాష్ట్రిమందలి అమృతసర్ పట్టణమునందు ప్రభుత్వమువారు గావించిన ఘోరకృత్యములలో నొకటియగు 'జలియన్‌వాలాబాగ్' హత్యలఫలితముగాచనిపోయిన జాతీయవీరుల జ్ఞాపకార్థము ప్రతియేటను ఏప్రిల్ ౬ వ తేదిమొదలు ౧౩ వ తేదివరకు 'జాతీయసప్తాహము' జరుపబడుచున్న సంగతి ఎల్లరెరింగినదే-

కలవరాల బహిరంగసభ

శ్రీ ముందుముల రామచంద్రరావు గారు అధ్యక్షతవహించిరి

[విలేఖరి] హైద్రాబాదు [దక్కను] ౧౦-౩-౫౦ఫ.

గడచిన ౧౬ అర్ది బెహెస్తుకొకాన సాయంకాలము ౬ గంటలనుండి కలవరాల జాగీరు గ్రామములో శ్రీయుత ముందుముల రామచంద్రరావు గారిఅధ్యక్షతక్రింద ఒక బహిరంగసభజరిగెను. దాదాపు౫౦౦మంది సభకువచ్చిరి జిల్లాసంఘ కార్యదర్శి పల్లెగడ్డ హనుమంతరావు, స్థాయిసంఘ కార్యదర్శి చిక్కపల్లి రామచంద్రరావు హిందూస్థాన్ మ్యూచువల్ భీమాకంపెని ఆర్గనైజరు జానపాటిసత్యనారాయణ ఖద్దరుసంఘ ప్రచారకులు చిక్కపల్లిలక్ష్మీకాంతరావు గార్లు. ఆంధ్రమహాసభ,దాని యుద్దేశ్యములనుగూర్చి విపులముగా సభికులకు తెలియునట్లు బోధించిరి ప్రజలలో గల్గిన ఉత్సాహము, శ్రద్ధ గమనింపదగి యున్నది.

సభముగించి, అధ్యక్షులవారు మోటారుపై నాపకువచ్చుచుండగా బుసిరెడ్డిపల్లెవాసులు దారిలో ౧౦౦మంది కాచుకొనియుండిరి అడ్డమువచ్చి తమ కష్టసుఖములువిని, తమగ్రామమునకు విచ్చేయవలసినదని అధ్యక్షులవారిని ప్రార్థించిరి అప్పటికే రాత్రి చాలాఅయినందున మరొకపర్యాయమువచ్చినప్పుడు వత్తుమని అధ్యక్షులవారు సెలవిచ్చిరి.

ఈజాతీయవారమునందు శుద్ధఖద్దరువిక్రయము గావించుట, హిందూ- మహమ్మదీయసఖ్యతకైకృషిచేయుట అస్పృశ్యతానివారణకై ప్రయత్నించుట ముఖ్యమైన కార్యక్రమమని గాంధీమహాత్ములవారు ఆదేశించినారు,

గానప్రతివారును ఖద్దరువేసికొని అన్నాతరుణమునందు యువకులతోపాటు సహాయముచేయుదురని నిజాంరాష్ట్రప్రజలను వినయముతో వేడుచున్నాము-

మరియు, ఏప్రిల్ ౬వతేదీనుంచి ౧౩ తేదివరకు హైద్రాబాద్, సికింద్రాబాదులయందు ఖద్దరుయింటింటికితీసుకొనిపోయి విక్రయించుటకు గాను చాలామంది వాలంటీర్లుఅవసరముగాన ఈపనియందుతోడ్పడదలచినవారు ఖాదీ ప్రచారసంఘ కార్యాలయమునందు తమపేర్లను నమోదుచేయించుకొనప్రార్థితులు-

ఇట్లు

జానపాటి సత్యనారాయణ

ఆర్గనైజరు, ఆంధ్రప్రాంతీయ

ఖాదీప్రచారసంఘం హైదరాబాదు

హైదరాబాదు సివిల్ సర్వీసు అసోసియేషను

హైదరాబాదు(దక్కను) అర్దిబెహెస్తు ౧౯

హైదరాబాదు సివిల్‌సర్వీసు అసోసియేషను యొక్క వార్షికవిందులో అసోసియేషను అధ్యక్షుడగు రాజాధర్మకరణ బహదర్ గారు (నిర్మాణశాఖమంత్రి,) ఉపన్యసించుచు నిజాంరాష్ట్రము బ్రిటిషువారికి యుద్ధంలో సహాయము చేయుచున్నందుకు మెచ్చుకొనిరి మొదట్నవారు హైదరీసతి గారి మరణముపట్ల విషాదము వెల్లడించిరి ఇప్పుడు యుద్ధంలో బ్రిటిషువారికి కావలసిన సరకులను తయారుచేయుటకై స్థాపించేపరిశ్రమలు స్థిరంగానుండేటట్లు చేసినచో, గ్రామోద్ధరణ కార్యక్రమంతోకలిసి అపరిశ్రమాభివృద్ధివల్ల జనులఆర్థికస్థితి బాగుపడగలదనిరి. ఈ పరిశ్రమలలో సివిల్‌సర్వీస్ వారిని ఎక్కువగా చేర్చవలెనని కోరిరి. ఇప్పుడు ప్రభువుగారిచే అమోదితమైన స్టేట్ బ్యాంకు స్థాపించినచో వ్యవసాయకులకును, పారిశ్రామికులకును సహాయము కలుగుననిరి. నైజాం రైల్వేను తమచేతియందుంచుకొని లాభసంతముగా చేయగల్గినందుకు రాజా ధర్మకరణ బహదర్ గారు రైల్వే సర్ అక్బర్ హైదరి గారిని మెచ్చుకొనుచు, రైల్వేలోకూడ సివిల్ సర్వీస్ వారినిచేర్చవలెననిరి

ప్రభుత్వంవారు ప్రభుత్వోద్యోగాల విషయంలో చేయవలసిన మార్పులనుగురించి ఆలోచించి సివిల్‌సర్వీసును పునర్నిర్మాణంచేయుటకు, అన్ని ప్రభుత్వశాఖలలో గెజెటెడ్ అధికారుల జీతాలు ఒకేరకంగానుండునట్లు చేయుటకై జీతాల స్కేళ్లను మార్పించుటకును ఆజ్ఞనిచ్చినారని ధర్మకరణ గారు చెప్పిరి.

తుదకు ధర్మకరణ గారు బ్రిటిషింఢియాకు ప్రత్యేకమైపోయిన సివిల్‌సర్విసు విద్యార్థులను ప్రధానమంత్రిగారిని అవశ్యంగా పెట్టుకొనవలెనని చెప్పి దేశసేవలోను, ప్రభుసేవలోను గొప్ప ఆదర్శముతప్రకారము చేయవలెననిరి

ప్రధాన మంత్రిగారి సమాధానము

ప్రధానమంత్రి గారు సమాధానమిచ్చుచు సివిలుసర్విసువారలను పరిపాలనలో ఉద్యోగులనుగ నియమించుచుండుటవల్ల పరిపాలన అంతకంతకు ఎక్కువసామర్థ్యంతో జరుగుచున్నదని చెప్పిరి సివిల్‌సర్విసువారలను పరిశ్రమలలో చేర్చువిషయములో బ్రిటిష్ఇండియాలో పారిశ్రామికకేంద్రాలు శిక్షణ కేంద్రములు ఏర్పాటు చేయవలెను వాలోచించుచున్నామనిరి బ్రిటిషుఇండియాలో సివిల్‌సర్విస్ విద్యార్థులు పోయినచో అక్కడిమంచిని నేర్చుకొని చెడునువదలవలెననియు, తాము గొప్ప సంప్రదాయాలుగల సంస్థానమునకు చెందినవారలమని స్మరించుకొనవలెననియు, తిరిగివచ్చి పనిలోచేరినతర్వాత నిజమైనప్రజాసేవకులుగానుండుటకు యత్నించవలెననియు, ప్రజలకు సులువుగా అందుబాటులోనుండవలెననియు, ఈవిధంగా ప్రజలకును ప్రభుత్వోద్యోగులకునుమధ్య మంచిఅభిప్రాయాలతో గుననియు ప్రధానమంత్రిగారు చెప్పిరి పైఅధికారి ఆజ్ఞలకు విధేయులైయుండవలెననిరి

మ. ఘ. వ. నిజాం స్టేటు రైల్వే

1 ఏప్రెల్ 1941 నుండి అమలులోనికివచ్చు ప్యాసింజరుబండ్ల రాకపోకల సంక్షిప్తపట్టిక

పెద్దలైను

		2 ప్యాసింజరు	78 రేల్ కార్.	22 మిక్స్డ్	4 ప్యాసింజరు	10 రేల్ కార్.	12 ప్యాసింజరు.
		గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
				ఎక్స్ పర్లి వైజ్ నాథ్.		ఎక్స్ బిదర్.	
వాడి	పో.	9 28			11 47		
వికారాబాదు	వ.	6 18		20 6	14 10	17 35	
	పో.	6 26		20 27	14 18	17 38	
బేగంపేట్	,,	7 47		22 22	15 30	18 56	
హైదరాబాదు డి. జి.	వ.	8 5		22 40	15 48	19 8	
	పో.	8 21	12 28	23 5	15 53	19 11	19 40
సికింద్రాబాదు	వ.	8 40	12 45	23 40	16 24	19 36	19 57
	పో.	9 5	12 52				20 15
భువనగిరి	,,	10 10	13 43				21 16
కాజీపేట	వ.	12 20	15 15				23 7
						14 మిక్స్డు	6 జి.టి. ఎక్స్.
బల్లార్షా	వ.						21 35
	పో.					8 20	న్యూ ఢిల్లీ 22 2
కాజీపేట	వ.					14 50	3 9
						8 ప్యాసింజరు	
	పో.	12 35	15 18			15 32	3 39
వరంగల్	,,	12 46	15 28			15 44	3 50
డోర్నకల్ జం.	వ.	14 35				17 34	5 24
	పో.	14 52				17 48	5 40
	వ.	17 52				20 55	8 40
బెజవాడ							మద్రాసుకు,
	పో.	...					9 5

		1 ప్యాసింజరు	7 మిక్స్డు	11 ప్యాసింజరు	9 రేల్ కార్.	5 జి.టి. ఎక్స్.	8 ప్యాసింజరు	21 మిక్స్డు.	77 రేల్ కార్.
		గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
బెజవాడ	వ.	...	...			17 30 మద్రాసు నుంచి			
	పో.	6 15	8 45			17 54			
డోర్నకల్ జంక్షన్	వ.	9 40	12 34			20 41			
	పో.	9 58	12 58			21 1			
వరంగల్	,,	11 50	15 39			22 47			16 32
కాజీపేట	వ.	12 7	16 10			23 2			16 43
			13 మిక్స్డ్.						
	పో.		16 30			23 32			
బల్లార్షా	వ.		23 0			4 51 ఢిల్లీకి పోవును			
	పో.					5 11			
కాజీపేట	వ.								
	పో.	12 27		3 38					16 46
భువనగిరి	,,	14 58		5 34					18 23
సికింద్రాబాదు	వ.	16 15		6 38	గం. ని.		గం. ని.	గం. ని.	19 15
	పో.	17 8		6 48	10 0		9 8	5 40	19 18
హైదరాబాదు డి. జి.	వ.	17 27		7 16	10 13		9 37	6 5	19 32
	పో.	17 42			10 15		9 45	6 18	
బేగంపేట	,,	17 51			10 28		9 57	6 37	
వికారాబాదు	వ.	19 29			11 46		11 18	9 2	
	పో.	19 41			11 48		11 38	9 17	
వాడి	వ.	22 7			బిదరుకు		14 17	పర్లికి.	

బ్రాంచిలైను బండ్లు

వికారాబాదు - పర్లి - వైజ్యనాథ్ శాఖ.

		21 మిక్స్డు.	9 రేల్ కార్			10 రేల్ కార్	22 మిక్స్డు.
		గం. ని.	గం. ని.			గం. ని.	గం. ని.
		ఎక్స్ సికింద్రాబాదు,	ఎక్స్ సికింద్రాబాదు,	పర్లి వైజ్యనాథ్	పో.		6 40
				మహమ్మదాబాదు-బిదరు	వ.		15 38
					పో.	15 48	16 36
వికారాబాదు	వ.	9 2	11 46	వికారాబాదు	వ.	17 35	20 6
	పో.	9 17	11 48		పో.	17 38	20 27
మహమ్మదాబాదు బిదరు	వ.	12 50	13 35			సికింద్రాబాదుకు	సికింద్రాబాదుకు
	పో.	13 47					
పర్లి-వైజ్యనాథ్	వ.	22 10					

డోర్నకల్ జంక్షన్ - సింగరేణికాలరీసు శాఖ

		16 మిక్స్డు,			15 మిక్స్డు,
		గం. ని.			గం. ని.
డోర్నకల్ జంక్షన్	పో.	10 5	సింగరేణికాలరీసు	పో.	13 10
సింగరేణికాలరీసు	వ.	11 30	డోర్నకల్ జంక్షన్	వ.	14 20

డోర్నకల్ జంక్షన్ - భద్రాచలంరోడ్ శాఖ

		18 మిక్స్డు	20 మిక్స్డు			17 మిక్స్డు	19 మిక్స్డు
		గం. ని.	గం. ని.			గం. ని.	గం. ని.
డోర్నకల్ జం.	పో.	10 52	22 10	భద్రాచలంరోడ్	పో.	15 0	2 20
భద్రాచలంరోడ్	వ.	1[illegible] 2	0 20	డోర్నకల్ జం.	వ.	17 20	4 40

చిన్నలైను

		39 షటిల్.	35 ప్యాసింజరు			41 షటిల్
		గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
ద్రోణాచలం ...	పో.	6 40	10 55			15 30
కర్నూల్ టౌన్	వ.	7 53	12 3			16 47
	పో.	37 ప్యాసింజరు.	12 18			
మహబూబ్ నగర్	వ.		15 50	34 ప్యాసింజరు.	30 ప్యాసింజరు.	32 ప్యాసింజరు.
	పో.	6 25	15 58			
హైదరాబాదు	వ.	9 52	18 50			
డెం. జి.	పో.	10 1	18 55	6 12	17 10	19 18
సికింద్రాబాదు	వ.	10 20	19 15	6 41	17 33	19 43
	పో.			7 4	17 48	20 0
నిజామాబాదు	వ.			11 37	22 35	23 49
	పో.			11 49		0 1
నాందేడ్ ...	,,	44 షటిల్.		14 48	54 షటిల్.	2 37
పూర్ణా	వ.			15 35		3 21
	పో.	19 42		15 55	6 8	3 41
పర్భని	వ.	21 2		16 38	6 58	4 16
	పో.	21 12		16 48	7 8	4 26
జాల్నా	వ.	పర్లి.		19 45	10 40	7 6
					56 స్పెషల్	
	పో.			20 5	11 7	7 30
ఔరంగాబాద్ ...	,,			1 39	13 15	9 7
మన్మాడ్ ...	వ.			0 35	రాక	12 2

		33 ప్యాసింజరు.	31 ప్యాసింజరు	55 స్పెషల్		
		గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	
మన్మాడ్ ...	పో.	2 38	13 0			
ఔరంగాబాదు ..	,,	5 18	15 51	13 55		
	వ.	6 55	17 30	15 56		
జాల్నా				53 షటిల్	43 షటిల్	
	పో.	7 13	17 45	16 22	ఎక్స్ పర్లి	
	వ.	10 8	20 21	19 39	4 0	
పర్భని	పో.	10 7	20 25	19 47	4 40	
	వ.	10 48	21 2	20 35	5 44	
పూర్ణ	పో.	11 8	21 30			
నాందేడ్	వ.	11 47	22 15	29 ప్యాసింజరు		
నిజామాబాదు	వ.	14 50	1 30		36 ప్యాసింజరు	38 ప్యాసింజరు
	పో.	15 2	1 42	4 34		
సికింద్రాబాదు	వ.	19 32	6 17	9 43		
	పో.	19 50	6 28	9 53	6 52	17 45
హైదరాబాదు డెం. జి.	వ.	20 7	6 45	10 13	7 2	18 0
	పో.				7 7	18 5
మహబూబ్ నగర్	వ.	షటిల్.			9 54	21 18
	పో.				10 2	
కర్నూల్ టౌన్	వ.				13 30	
	పో.	8 40			13 40	42 మిక్స్డ్
ద్రోణాచలం ..	వ.	10 00			14 50	17 30
						19 57

బ్రాంచ్ లైను బండ్లు.

పూర్ణా-హింగోలి శాఖ.

		45 మిక్స్డు			46 మిక్స్డు
		గం. ని.			గం. ని.
పూర్ణా.. ...	పో.	6 20	హింగోలి...	పో.	11 35
హింగోలి.. ...		10 0	పూర్ణా...	వ.	15 0

పర్భని, పర్లి-వైజ్యనాథ్ శాఖ.

		44 షటిల్	48 షటిల్			43 షటిల్	47 షటిల్
		గం. ని.	గం. ని.			గం. ని.	గం. ని.
			ఎక్స్ పూర్ణ	పర్లి వైజ్యనాథ్...	పో.	1 20	6 0
పర్భని ...	వ.	21 2	—	పర్భని ...	వ.	4 0	8 40
	పో.	21 12	11 42		పో.	4 40	—
పర్లి వైజ్యనాథ్ ...	వ.	23 52	14 20				పూర్ణకు

నిజామాబాదు-జానకంపేట్-బోధన్ శాఖ

		50 మిక్స్డు	52 మిక్స్డు			49 మిక్స్డు	51 మిక్స్డు
		గం. ని.	గం. ని.			గం. ని.	గం. ని.
నిజామాబాదు...	పో.	6 30	18 30	బోధన్...	వ.	9 0	21 10
బోధన్...	వ.	8 20	20 30	నిజామాబాదు...	పో.	10 55	23 0

సికింద్రాబాదు,
తేది 28 ఫిబ్రవరి 1941.

ఎ. డబ్ల్యు. వాట్సు,
చీఫ్ ట్రాన్స్పొర్టేషన్ సూపరింటెండెంటు.

నిజాంరాష్ట్ర ద్వితీయ చేనేత పారిశ్రామిక మహాసభ

శ్రీమద్వ్యయనామసంవత్సర చైత్ర శు॥ ౧౦ కరియగుఖుర్దాదు ౧౩౫౭ ఫసలీ ఏప్రిల్ ౧౯౪౭ సం॥ గురువారం వరంగల్ తాలూకా మానుకోటలో చేనేతపారిశ్రామిక మహాసభజరుపబడును. ఈసభలో నైజాంరాష్ట్ర చేనేతపారిశ్రామికుల అభివృద్ధికను గుణ్యముగతీర్మానములు గావింపబడును. చేనేత పారిశ్రామికులకు తగుసౌకర్యములొనరింప ప్రభుత్వమువారినిగోరుచు ముఖ్యముగాతీర్మానింపబడును. నిజాంరాష్ట్రమందలి చేనేతపనివారెల్లరు జాతిమతవిచక్షణలేకుండ నీసభలోపాల్గొని సభను విజయవంతముగావింతురని నమ్ముచున్నాము: ఇతరగ్రామములవారికి ఉచితభోజనసౌకర్యము లొనరింపబడును.

ఈసభకు సోలపురవాస్తవ్యులు ప్రసిద్ధవదాన్యులు పద్మశాలియువకమహాసభ పితామహులునగు శ్రీమాన్ వడ్డెపల్లి వినోబాగారు ప్రారంభోత్సవముగావింతురు. దేవరకొండవాస్తవ్యులు శ్రీమాన్ పగిడిమర్రి యెల్లయ్య హైకోర్టువకీలుగారు యీసభకధ్యక్షతవహింతురు. ఈసభకుయిబ్బందులు తెలుపుకొనువారు, తీర్మానములు బంపదలచుకొనువారు చైత్రశు॥ సప్తమిలవరకే మాకార్యాలయమునకందజేయవలెను. కార్యాలయవిలాసం "శ్రీమాన్ వనం కృష్ణమూర్తి హైకోర్టు వకీలుగారు మానుకోట (మహబూబాబాద్) వరంగల్ జిల్లా (నైజాం.)"

ఇట్లు విన్నవించువిధేయులు:

గుడిమళ్ల జానకిరాములు గారి

వెంకట నారాయణ

అధ్యక్షుడు: ని. చే మహాసభాహ్వానసంఘం

కార్యదర్శులు:

రామా బాల్లింగం,

రాచర్ల రాజలింగం.

వలసబిల్లు పట్ల సింహళ ప్రభుత్వం బెదరింపు

కొలంబో మార్చి ౨౧

వలసబిల్లుమీద ఇంకాసింహళంస్టేటుకౌన్సిలో చర్చసాగుచున్నది. ఈబిల్లునుబలపరచే వరందరు విదేశస్థులంయు దేశంలోకి రానీకుండా అప్పటిసింహళదేశప్రజల సంరక్షణకు అవసరమనియువాదించుచున్నారు. ఈబిల్లునప్రతిఘటించేవారందరును ఇాకేలం రాజకీయపుకౌశల్యమనియు, ఇందువల్ల ఇండియా సింహళముల మధ్యవిరోధము హెచ్చుననియు తెలుపుచున్నారు. సింహళప్రభుత్వస్థానిక స్వపరిపాలన శాఖమంత్రి "ఈబిల్లును గద్దుకాని ఇండియాప్రభుత్వముకాని త్రోసివేసిన యెడల మేముతీసికొనవలసిన చర్యలు నిర్ణయించుకొనుచున్నాము, ఢిల్లీతో ఇటో అటో తేలిపోగలదు" అని పకటించిరి. కథనుంగరివారము వరకు వాయిదావేయబడినది.

సంయుక్త రాష్ట్రంలో మియాసుక్కుల తగవు

ప్రభుత్వ వైఖరి

మార్చి ౧౯ం తేదిన సంయుక్తరాష్ట్ర ప్రభుత్వం వారుఒకప్రకటనచేసిరి. షియాలకును, సున్నీలకునున్న విభేదాలవిషయములో తాముజోక్యము కలిగించుకొనకుండుటకు నిశ్చయించుకున్నామనియు, తాము రాష్ట్ర ప్రభుత్వాధికారులుగా రాష్ట్రంలో అవసరమయినప్పుడు శాంతిసంరక్షణకుగాను తగినచర్యలనే తీసుకొనగలమని పునఃప్రకటన చేసిరి.

అయోధ్యనగరంలోని లఖనవ్ కర్బలా వారి వీలయిననేదవరకు ఉభయపక్షాలవారును ఒకసమాధానానికి రావలేనని కోరిరి. సమాధానంకుదరకున్నను వీలయినంతవరకు ఒకపక్షంవారు ఇంకొకపక్షంవారికి ఎట్టి కోపోద్రేకానికినిఅవకాశమీయరాదని కోరబడినది.

రవీంద్రుని ఆరోగ్యం

రవీంద్రనాథటాగూరుగారికి సంపూర్ణఆరోగ్యంగానిదౌర్బల్యంగాని కలుగలేదు. గతకొన్నివారాలలో వారిస్వాస్థ్యాభివృద్ధికొంత కనుపడినది. ఎట్టిబహిరంగ కార్యక్రమాలలోను పాల్గొనజాలరు. వారికిసంపూర్ణవిశ్రాంతి చాలా అవసరము.

జవహర్లాలు నెహ్రూగారి జైలుజీవితం

విజయనగరం మహారాజా కుమారుడితో సంభాషణ

మార్చి ౨౨వ తేదిన లక్నో జిల్లా జెయిలులో విజయనగరంమహారాజ కుమారుగారు పండితజవహర్‌లాల్ నెహ్రూగారినిచూచి మాటాడిరి.

"నెహ్రూగారువాకు చాలసంతోషంగాను ఆరోగ్యముగాను కనబడినారు" అనిమహారాజ కుమారుగారుప త్రికలవారికి చెప్పిరి. "ఆయన యీమధ్యచాలాపుస్తకాలు చదువుచున్నారు" అనికూడా చెప్పిరి.

యుద్ధంచే ధరలు హెచ్చినందుకు జీతాల హెచ్చింపు

యుద్ధంవలన ధరలు హెచ్చుటవల్ల తక్కువ జీతాలుతీసికొనే బొంబాయి ప్రభుత్వోద్యోగులకుగాను బొంబాయిప్రభుత్వమువారు కొన్నియేర్పాటులు చేసిరి.

బొంబాయినగరంలో నెలకు ౪౦ రూపాయిలకు తక్కువజీతంతీసికొనువట్టియు ఇతరప్రదేశాలలో ౩౦ రూపాయిలు తీసుకొనువట్టియు దినమంతయుపనిచేయుపనివాండ్రకు నెలకు ౨ రూపాయిలచొప్పున హెచ్చుచేసెదరు. స్థానిక అధికారాలక్రింద కొనిసంస్థలప్రభుత్వమువారు సహాయముచేయుచున్నారు. ఒక స్థానిక సంస్థవారు తక్కువజీతగాండ్రకుఇట్టిజీతాల హెచ్చింపుపద్ధతినిఅవలంబించినట్లయితే ఆఖర్చుకు ప్రభుత్వమువారు అంగీకరించెదరు.

కేంద్రశాసన సభలో క్రొత్తస్వతంత్ర పక్షము

క్రొత్తఢిల్లీ, మార్చి ౨౧

"స్వతంత్రపక్షం" అనుపేరుతో నేడు కేంద్రశాసనసభ యగుఅసెంబ్లీలో ఒకక్రొత్త పక్షముఏర్పడినది. ఈపక్షానికి సర్ హెచ్ మీడ్జే గారు నాయకులు, సర్ మహమ్మద్ యాకూబ్ గారు డిప్యూటీనాయకులు, మౌలవీ భాయిలాల్ భాయి గారు విప్ గా వుందురు.

ఈ కింది సభ్యులు యీపక్షంలో చేరుచున్నారు. దుస్సారా మహారాజా, నీలాంబర్ రావా, రాజా సుశీల్ పాల్ సింగ్, మాబాన్, అబ్దుల్ గనీద్ చౌదరి, డాక్టర్ డిసూజా శివరాజ్, కజ్మీ గార్లు. కజ్మీ గారు ఇన్నాటివరకు కాంగ్రెసు పక్షంలో ఉండిరి.

అసెంబ్లీలో యీకొత్తపక్షానికి ప్రత్యేకంగా ఒకవైపుస్థానాలనివ్వవలసినదని పక్షనాయకులు అధ్యక్షునికోరిరి.

ఆర్యసమాజము, కామాటీపురము (బొంబాయి)

తా॥ ౧౨-౩-౪౧ బుధవారముసాయంకాలము ౬ గంటలకు సమాజమందిరంలో భజన ఉపదేశము, తర్వాత శ్రీమాన్ ఎం చిన్నయ్యగారి హిందీఉపన్యాసము జరిగినవి తర్వాత శ్రీమాన్ ఎ. పి. రీడర్ గారు తెలుగులో ఉపన్యాసముచేసిరి.

ఆటుపిమ్మట శాంతిపాఠముతో సభముగిసెను.

సంవత్సరము చందా
౭ హాలీ రూపాయిలు
ఆరుమాసాలకు
3 రూపాయిలు
బ్రిటిషిండియా కు
సంII చందా
[illegible] శిల్లాఁగు.
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

The only
Popular Paper
That reaches
The masses
In the Dominions

Best Medium
for
Advertisement

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume **15** — **Hyderabad-Dn** — **Monday 31 th March 1941** — *Number* **90**

బ్రిటిషువారి యుద్ధప్రయోజనము

హాలిఫాక్సు ప్రభువుగారి ప్రకటన

అమెరికాసంయుక్త రాజ్యమందు బ్రిటిషు ప్రభుత్వపు రాయబారిగనున్న హాలిఫాక్సుగారు ఆ రాజ్యమందలి న్యూయార్కు నగరంలో "పిల్గ్రిమ్సు సొసైటీ" వారు ఏర్పాటుచేసిన విందుసందర్భంలో ఉపన్యసించుచు బ్రిటను యుద్ధంలో దిగినందుకు ప్రయోజనములను మొదటిసారిగ తెలిపిరి. అందులో మొట్టమొదటి ప్రయోజనము యుద్ధములో జయముకలుగుటకుట. రెండవది ఇకముందెన్నడును ఇట్టియుద్ధములు జరుగకుండ చేయుట. మూడవది భావిసంపదను న్యాయంగా విభక్తమగునట్లు చేయుట.

నాజీపద్ధతివల్ల శరీరదాస్యమే గాక, ఆధ్యాత్మిక విషయములయందును, రాజకీయ విషయములయందును, ఆర్థిక విషయములయందును దాస్యమే ఏర్పడగలదనియు జర్మనీపద్ధతి శేజర్మనులు పాలకులుగను, తక్కినవారలు పాలితులును అగుదురనియు హాలిఫాక్సుగారుచెప్పి, హిట్లరు ఈపద్ధతిని యూరపుఖండంలో వ్యాపింప చేయుటతో మాత్రమే తృప్తిపడుట లేదనిరి: "అప్పుడే హిట్లరు ఆఫ్రికాలోను, ఆసియాలోను విశాల ప్రదేశములను ఆక్రమించుకొనుటకు ఎత్తులు వేయుచున్నాడు. యూరపుఖండంలో ఆ ప్రతిహతాధికారమును స్థిరపరచుకొన్నవెంటనే అతడు అమెరికా సంయుక్తరాజ్యానికి దక్షిణంలోఉండే రాజ్యాలపైబడగలడు జర్మనుల అప్రతిహతాధికారవ్యాప్తికి అమెరికా అటంకపడుచుండుటవల్ల అమెరికా ఆయుధములను సమకూర్చుకొనుటకుముందే దానిపైబాడిచేయగలడు ఏపక్షములోనైనను యూరపు, ఆసియా, ఆఫ్రికాఖండాలలో వ్యాపారంచేసికొనుటకు అమెరికనులు జర్మనీవిధించేషరతులపై ప్రవేశించవలసినదే గాని మరొకమార్గము లేకుండపోగలదు ఈపనికి హిట్లరు యత్నించుచున్నాడనేది చెప్పజాలము" అనిహాలిఫాక్సుగారు చెప్పిరి

భావివ్యవస్థ ఎట్లుండవలెనో చెప్పుచు హాలిఫాక్సుగారు ఇట్లనుదిరి— "జాతులు పరస్పరము ఆర్థికక్షేమముకొరకు సహకారము చేసికొనుటకును, అవసరమైనచో పరస్పరము శత్రువునుండి రక్షించుకొనుటకును సంసిద్ధమైయున్ననే గాని వాటిస్వాతంత్ర్యము, స్థిరత్వము నిలువజాలవు ఆర్థిక విషయములలో అట్టిసహకారమువల్లనే ఏదిగనిసిద్ధించగలుగును ఏపక్షమువారుగాని తోడిభాగస్థులపై అధికారముచెలాయించుకొనుటకు ఉద్దేశ్యముకలిగి యుండరాదు, చిన్నజాతియైనను, పెద్దజాతియైనను ఉండవలసినదే. ఇట్టిజాతులపరస్పరసంబంధములు సరియైనపద్ధతిప్రకారము మారుటకుతగినట్లుగా అంతర్జాతీయవ్యవస్థ ఉండవలెను వ్యక్తిస్వాతంత్ర్యము మొత్తముపైజాతియొక్క అవసరములను దృష్టిలోనుంచుకొనవలసినట్లే, ఇకముందు ప్రతిరాజ్యము న్ను ఇరుగుపొరుగురాజ్యాల రాజకీయార్థికక్షేమము దృష్టిలోనుంచుకొనవలెను..........

ఇష్టపడనిజాతులపై వారికిష్టముగాని సంఘముల అధికారమును బలవంతంగా పెట్టుటవల్ల ప్రయోజనముండదు, జాతులలోనివారల యోగక్షేమశ్రద్ధాభివృద్ధికి తగినట్టి రాజకీయ నైజపరిస్థితులను ఏర్పరచుటకు ప్రయత్నించుటయే కర్తవ్యము అనిహాలిఫాక్సుగారు చెప్పిరి,

బ్రిటిషు సామ్రాజ్యంలో జనసంఖ్య, సంపద, జాతి, సామాజికాచారాలు వీటివిషయాలలో భేదాలుండే జాతులున్నవి, అవిఇప్పటికైనను నిర్బంధంలేకుండా ఒకకట్టులోకి రావచ్చును.అట్టి బ్రిటిషు సామ్రాజ్యపుకట్టు ప్రపంచమంతయు ఒకకట్టుగాఏర్పడుటకు పంతెనవలెనో చూడవచ్చునని హాలిఫాక్సుగారనిరి, ప్రపంచమంతయు ఒక్కకుటుంబముగ లేనుండుట ఆదర్శమనిరి, యుద్ధం ముగిసినతర్వాతకూడ జర్మనీసహకారక చేయగలదని నమ్మకంకలిగేటంతవరకు ప్రపంచంలో శాంతిని, స్వాతంత్ర్యమును రక్షించ కంకణముగట్టినజాతులు ఆన్నియుచాలినంత సేనను ఉంచుకొనవలెననిరి,

అట్లాంటిక్ సముద్రములో నౌకలయుద్ధమును గురించిచెప్పుచు హాలిఫాక్సుగారు రాబోవునెలలో ఆయుద్ధాలవల్ల బ్రిటిషువారికి గొప్పనష్టాలు కలుగవచ్చునుగాని చాలినంతబలంగాను వేగంగాను బ్రిటిషువారు రక్షణపద్ధతులను వృద్ధిచేసినచో అది పరిమితమవునని చెప్పిరి. బ్రిటిషువారికి ఓడలకు కలుగుచుండే నష్టాలు హెచ్చుచుండ వాటిని ఉపద్రవకరప్రమాణముకంటె తగ్గించుటకై బ్రిటిషువారి రక్షణయుద్ధములు ముందు నెలలో పోరాడుచుండగలవని హాలిఫాక్సుగారు చెప్పిరి. ఆమెరికాసహాయముంచేస్తే బ్రిటిషువారు గెలిచేవిషయంలో సందేహం లేదనిరి, బ్రిటనులో జర్మను సేనలు ప్రవేశించజాలవని మహావిశ్వాసంతో హాలిఫాక్సుగారు చెప్పిరి

హత్యాభియోగము

హైదరాబాదు దక్కన్, మార్చి [illegible]

మొదటి సెషన్సు జడ్జియగు మహమ్మద్ ఆహమదుల్లాగారు మార్చి [illegible] తేదిన ఒక హత్యాభియోగంలో తీర్పునిచ్చిరి. నిందితుడగు నాందార్ ఖానుసుజాల్నాలోని పిచ్చిఆస్పత్రికి పంపుటకై, ఉన్నతన్యాయస్థానము అనుమతిపొంది ఆజ్ఞాపించిరి, ఈఅభియోగంలో పోలీసువారి అభియోగపత్రము ప్రకారము మిరియాలగూడెం తాలూకాలోని ఒక పాహుకారుయొక్క చవతితల్లి కొన్నిఏండ్ల క్రిందట బావిలోపడిచచ్చెను— దానిపై నాందార్ ఖానను అక్కడి పోలీసు హెడ్ కానిస్టేబిలు ఆ సాహుకారునుండి కొంతలంచముకోరి, లంచమీయనిచో ఆసాహుకారును చిక్కులపాలు చేసెదనని బెదరించెనట. ఈవిధంగా సాహుకారునుండి రూ. [illegible] లు తీసికొనబడెనట. తర్వాత అతడు మరి రూ. [illegible] లు కోరెనట, ఈలోగా నాందార్ ఖానపై కొన్నిఫిర్యాదులు వచ్చుటచే అతనినిపనినుండి తొలగించిరి కాని అతడింకను సాహుకారును లంచమునకై పీడించుచునేయుండెను, అప్పుడు ఆసాహుకారు అసంగతిని పోలీసులకు తెలిపెను, అందుపై నాందార్ ఖాను సత్ప్రవర్తనగానుండునట్లు ప్రమాణముచేయుటకు జమానతుగా రూ. [illegible] లీయవలెనని ఆజ్ఞాపించబడెను, అప్పటికిని నాందార్ ఖాన్ మరల సాహుకారును లంచమునకై పీడించెను. సాహుకారు ఇవ్వనిరాకరించగా నాందార్ సాహుకారును కత్తితో పొడిచిచంపెనట, తర్వాత నాందార్ ఖాన్ మసీదుకపోయి ప్రార్థనచేసి పోలీసులకుతానే లొంగిపోయెనట,

సెషన్సు జడ్జిగారు నిందితుడు పిచ్చివాడని తేల్చి అతనిని పిచ్చిఆస్పత్రికి పంపించిరి.

హోలీఅల్లరుల అభియోగాలు


సికింద్రాబాదులో రాణిగంజులో హోలీనాడు జరిగినఅల్లరులసందర్భమున అరెస్టుచేయబడిన [illegible] మంది విచారణ సికింద్రాబాదు రెండవ మేజస్ట్రేటుసమక్షంలో మార్చి [illegible] తేదిన జరిగెను పోలీసు ఇన్స్పెక్టరు కొన్నాయుటిగారు సాక్ష్యమిచ్చుచు కొందరుహిందువులు ఇద్దరుముసల్మానులను కొట్టిరని తెలిపి తామురాణిగంజుకుపోయినప్పుడు పోలీసులపై ఇండ్లపైనుండి రెండువిసరబడెననియు చెప్పిరి. మొదట నరసయ్యయు.మరి ఆయిదుగురును పోలీసు సబిన్స్పెక్టర్ అగా మహమ్మదు అబ్దుల్లాచే తనవద్దకు తేబడిరనియు తర్వాత [illegible] మంది అరెస్టుచేయబడి వదలివేయబడిరనియు ఇన్స్పెక్టరుగారుచెప్పిరి,

సబిన్స్పెక్టరు మహమ్మదు అబ్దుల్లా మరిగొందరుపోలీసువారలును సాక్ష్యమిచ్చిరి, అద్దుసవాళ్లకు జవాబులిచ్చుచువారలు ముసల్మానులు బస్తీలపై పరప్రేరణచేతాము హిందువుల ఇండ్లలోదూరి స్త్రీలను పిల్లలను బాధించియుండలేదనిచెప్పిరి.

నిందితులపక్షంలో శ్రీ ఖాండేగారు వాదించుచున్నారు.

× × ×

మార్చి [illegible] తేదిన సికింద్రాబాదు రెండవ మేజస్ట్రేటుగారి సమక్షంలో యస్, నరిసిములు, లక్ష్మణాచారి అనువారలపై అభియోగమువచ్చెను, వీరలు మార్చి [illegible] తేదిన మతసంఘర్షణ జరుగగలదని లేనిపోనిభీతాహంకరిలిగించే వదంతులను వ్యాపింపజేసిరని ఆరోపణలోగలదు, వీరలు మహాకాళమ్మ గుడిదగ్గర హిందూముసల్మానులకొట్లాటలుజరిగినవనిచెప్పి కింగ్స్వేలో కట్టలదుకాణాలను మూయవలెనన్నారని పోలీసువారుచెప్పిరి, ఈఆరోపణలో చెప్పినట్లు తాము లేనిపోనివదంతులను వ్యాపింపజేసియుండలేదని నిందితులుచెప్పిరి, అభియోగము వాయిదాపడినది,



కమలానెహ్రూ స్మారక వైద్యశాల ప్రారంభోత్సవములో గాంధిమహాత్ముడు ఉపన్యసించుట.

వయోజనపాఠశాల స్థాపన

(స్వ-వి)

సూర్యాపేట, మార్చి [illegible]

తిమ్మాపురం సూర్యాపేటతాలూకాలోచేరినది. సుమారు [illegible] జనసంఖ్యగల ఈగ్రామము ఖమ్మంరోడ్డుకు [illegible] మైళ్లదూరంలో సూర్యాపేటకు [illegible] మైళ్ళదూరమునవున్నది.

తేది [illegible] నాడు సమీపములోనున్న చందుపట్ల గ్రామ జనసంఘాధ్యక్షులయిన శ్రీయుత వేలపల్లి వెంకటగోవింద రావు, శ్రీయుత వేపులపల్లి కన్నారంగారావు [కార్యదర్శి] ఇతరకార్య నిర్వాహక సభ్యులతోసహా ఇచ్చటికి వచ్చి గ్రామసంఘమును స్థాపించినారు. ఈసంఘమును చందుపట్లగ్రామసంఘముక్రింద ఉపసంఘముగా (తెలంగాణా ఆంధ్రనాయకుల అభిప్రాయానుసారముగ ఏర్పాటుచేసినారు.

శ్రీ స్నిగ్ధబ్రహ్మయ్యగారిని కార్యదర్శిగా ఎన్నుకొనయినది, [illegible] గంటలకాలమువరకు అంధ్రజనసంఘ ప్రాముఖ్యత, ఆరోగ్యము, వయోజనవిద్య ఇతరముఖ్యవిషయములపై వ్యాఖ్యానములుజరిగినవి. ఒకవయోజనపాఠశాలగూడ స్థాపించబడినది. సుమారు [illegible] పిల్లలు పెద్దలు చదువుకొనుచున్నారు శ్రీ సుబ్రహ్మణ్యయ్య, శ్రీ స్నిగ్ధబ్రహ్మయ్య గారలు పాఠశాలలో విద్యగరపుటకు అంగీకరించినారు, వారలకు ఒక సార్వజనిక సమావేశ జరుపుటకు నిశ్చయింపబడ్డది.

ఇప్పటికి రెండుసమావేశములు జరిగినవి. ప్రజలందరు జాతిమతభేదములేకుండా సభలలోపాల్గొనుచున్నారు.

పోలీసుకానిస్టేబిలు అరెస్టు-ఆత్మహత్య

ఒకసైకిలుదొంగతనము దొంగిలించినాడను అనుమానంపై అరెస్టుచేయబడినట్టి గురుబక్ష్ సింగ్ అను పోలీసు కానిస్టేబిలు మార్చి [illegible] తేదిన పోలీసు లాకప్పులోనుండగా తలపాగా తాటితో ఉరితీసికొని హత్యచేసికొనినట్లు 'హైదరాబాదు బులెటిన్' పత్రికలో ఒకవార్తవచ్చినది. సికింద్రాబాదు రెండవ మేజస్ట్రేటుగారు విచారణచేసికొనిరి.

త్రాగుటకు నీటియిబ్బంది

ఖమ్మంమెట్టులో చేరిన నిజాంపేటహరిజనులు ప్రతివేసవికాలములో నీరుదొరకక, త్రాగుటకుగూడా చాలాయిబ్బందులుపడుచున్నారు ఇచ్చటహరిజనులవాడ చాలాపెద్దది. అయినప్పటికిని ఒక్కబావియైనను లేదు. చెరువునీటివసతి గూడాలేక, అకారపుచెరువునుండి నీరుతెచ్చుకొనుచుందురు ప్రతివేసవికాలములో నీరుఎండిపోవును, త్రాగుటకుదొరకకపోగా వాడుకొనుటకుగూడా యిబ్బందిపడవలయును. యీవిషయమును అనేకసార్లు గమనించుచునేయుండి యీ తూటు నీసహాయముచేయుటలేదు. ప్రభుత్వమువారికి యిట్టిలకు సహాయము పెట్టుకొనినట్లుగూ తెలియవచ్చుచున్నది. ప్రభుత్వమువారు శ్రద్ధగైకొని యింతరహోట్లసహాయముచేసినట్లు ఈహరిజనులకుగూడా ఒకబావినిత్రవ్వించి. నీటియిబ్బందితొలగించవలయును.

ఇటీవల హరిజనులసేవాసంఘమువారు తమ పాఠశాలవద్దనొక బావినిత్రవ్వించుకొనియున్నారు, భగవానుని అనుగ్రహమున దానిలోనీరు త్రాగుటకు యోగ్యముగనేయున్నవి. ఇంతవరకును అనీటినే హరిజనులు ఉపయోగించుకొనుచున్నారు. కాని చెరువులోనినీరుఎండిపోగనే బావిలోనినీరుగూడాఎండిపోవుచున్నది. సంఘమువారుదయతో అబావినియింకా లోతుత్రవ్వించి నీరువేసవికాలములోకూడా సమృద్ధిగాదొరకునట్లు సమకూర్చవలెను. నీరేప్రాణాధారమనువిషయమునుగమనించి సంఘమువారు వెంటనే బావిమరమ్మతుచేయించవలెను.

ఇట్లు
ఒక హరిజనసేవకుడు

మ. ఘ. వ. ప్రభుత్వమువారి విరాళము

హైదరాబాదు (దక్కన్), మార్చి [illegible]

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు బెంగుళూరులోని 'భారతీయసైన్సుపరిషత్తు' (ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సు)కు మూడేండ్లకాలము ఏటేట రూ. [illegible] లిచ్చుటకు అంగీకరించినట్లు తెలియుచున్నది.

నాంపల్లి శ్రీరామభక్త సమాజము

శ్రీరామవసంత నవరాత్రోత్సవములు

హైదరాబాదు దక్కన్, మార్చి [illegible]

ఇక్కడి నాంపల్లిలో శ్రీరామభక్త సమాజంవారి యాజమాన్యమున ఆంజనేయాలయములో ఈవృష సం॥ చైత్రశు [illegible] నుండి జరుగుచున్నవి. ప్రతిరోజు ఉదయ, సాయంకాలములలో పూజలు, ప్రతిసాయంత్రము [illegible] గంటలనుండి [illegible] గం అవరకు హరికథలు, గానసభలు, ఉపన్యాసములు భజనలు మొదలైనవియుజరుగును, ప్రతిరోజు సాయంకాలము రాబోవురోజు కార్యక్రమము ప్రకటించబడును, ఏకాదశినాడు అష్టప్రహరాడు సంకీర్తనము, పూర్ణిమనాడు, హనుమజ్జయంతి, ఆ సాయంకాలము రథోత్సవము, తరువాత బీదలకన్నదానముజరుగును.

గతసంవత్సరని వేదిక

సమాజంవారి విక్రమసంవత్సరనివేదిక మాకు పంపబడినది ఆవిడుతుత్సవాలలో [illegible] హరికథలు [illegible] గానసభలు, ఒక ఉపన్యాసము జరుపబడెను. [illegible] బీదలకు అన్నదానముచేయబడెను వార్షికాయవ్యయాలలో ప్రమాదిసంవత్సరపునిలవ రూ [illegible] లతోకలిపి మొత్తము రూ [illegible] లు ఆదాయము మొత్తముఖర్చు రూ [illegible] లుపోగా రూ [illegible] లు నిలవ యున్నది—చందాలనిచ్చి, ఇతరవిధములసహాయపడినవారలకు అందరికిని కృతజ్ఞతలు తెలుపబడినవి.

ఈవృషసంవత్సరంలో ఉత్సవాలనుయింకా ఎక్కువలక్షణీయముగ చేయుదలచినారు. అందుకు రామభక్తులు ఎక్కువగా తోడ్పడవలెనని విన్నవించబడినది.

రెసిడెంటుగారు

సికింద్రాబాదు దక్కన్, [illegible]

హైదరాబాదు రెసిడెంటుఅగు గిడ్నీగారును వారిసతియు మార్చి [illegible] తేదిఉదయము బెంగుళూరు రైలులో ఉదకమండలానికిబయలుదేరి పోయిరి శ్రీ సాయిగారికి రాజకీయసలహాదారుడగు సర్ ఫ్రాన్సిస్ వైలి గారుపోయినగురువారము రాత్రి ఇక్కడినుండి ఢిల్లీకి ప్రయాణమైరి రెసిడెంటుగారు వచ్చిసాగనంపిరి

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Dn, Editor S. Prathapa Reddy B, A B.L.,